

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శుక్రవారం | నవంబర్ 03 2023 | www.navatelangana.com

ఎన్నికలకు పటిష్ఠమైన భద్రత

- రాచకొండ పోలీస్‌కమిషనర్ చౌహాన్
- ఎన్నికల నిబంధనలపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన
- రూ.40కోట్లు సీజ్ చేసినట్లు వెల్లడి

8లో...



హ్యాట్రిక్ విజయానికి బీఆర్ఎస్ ప్రణాళికలు

- సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు వివరణ
- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

8లో...



పోరాట గడ్డపై సీపీఐ(ఎం) పోటీ

- ఇబ్రహీంపట్నం బరిలో నిలిచేందుకు రెడీ
- స్పష్టం చేసిన రాష్ట్ర నాయకత్వం
- త్వరలో అభ్యర్థి ప్రకటన
- పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేస్తున్న జిల్లా కమిటీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్రగా పోటీ చేసేందుకు సీపీఐ (ఎం) సిద్ధమైంది. ఇండియా కూటమిలో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేయాలనుకున్న ప్పటికీ ఆ పార్టీతో టికెట్ల కేటాయింపు విషయంలో సయోధ్య కుదరకపోవడంతో సొంతంగా పోటీ చేయాలని నిర్ణయించిది. తమ శక్తి మేరకు ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. దీంతో కామ్రేడ్స్ ఎన్నికలకు రెడీ అవుతున్నారు. రెండు, మూడు రోజుల్లో అభ్యర్థులను ప్రకటించనున్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) కంచుకోట. ఇక్కడ ఎక్కువ కాలం కమ్యూ నిస్టులు ప్రాతినిధ్యం వహించారు. తప్పకుం డా ఇక్కడి నుంచి పోటీ చేస్తామని ఆ పార్టీ ప్రకటిస్తూ వచ్చింది. అయితే కాంగ్రెస్‌తో పొత్తు కుదిరితే పోటీ ఉండదని అందరూ భావించారు. అయితే కాంగ్రెస్‌తో పొత్తు కుదరకపోవడంతో ఇక్కడ సీపీఐ(ఎం) పోటీ చేయాలని నిర్ణయించింది. ఈ నియోజక వర్గంలో మరోసారి ఎర్రజెండా ఎగురవే సేందుకు సీపీఐ(ఎం) సిద్ధం అవుతోంది.

కేంద్రీకరించిన నియోజకవర్గ జాబితా లో ఇబ్రహీంపట్నం ఉండటం.. ఈ ప్రాం తంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండటం ఎర్రజెండాకు కలిసి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీనికి తోడు కమ్యూనిస్టులు ప్రాబల్యంతో వేల ఎకరాల ప్రభుత్వ భూములను పేదల కు పంపిణీ చేసిన చరిత్ర ఉంది. పేదల కోసం అనేక పనులు చేశారు. ఆనాడు ప్రజలకు చేసిన సేవ కమ్యూనిస్టులకు కలిసివ స్తుందని ఆ పార్టీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నామినేషన్ల నగారా..

నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

- రెడీ అవుతున్న ఆయా పార్టీ అభ్యర్థులు
- అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంగా దరఖాస్తుల స్వీకరణ
- 10వ తేదీ వరకు గడువు
- 13న పరిశీలన
- నామినేషన్ల ఉపసంహరణకు 15వ తేదీ వరకు అవకాశం



అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేటితో షురూ కానుంది. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంగా రెవెన్యూ కార్యాలయాల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. నామినేషన్లు వేసేందుకు ఆయా పార్టీల నుంచి అభ్యర్థులు దరఖాస్తులను రెడీ చేసుకున్నారు. ఈసారి పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేయనున్నారు.

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

అంతరాష్ట్ర దొంగలు అరెస్టు



- 240 కిలోల కాపరు వైరు, రూ.లక్షా 89 వేల నగదు, బైక్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మహేశ్వరం ఏసీపీ శ్రీనివాస్
- 34 కేసులను ఛేదించిన పోలీసులు

2లో...

నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ భారతి హొలికేరీ

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ భారతి హొలీకేరీ తెలిపారు. శుక్రవారం నోటిఫికేషన్ వెలువడ నున్న నేపథ్యం లో గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలీకేరీ నామినేషన్ల దాఖలుకు సంబంధించి పలు సూచనలు చేశారు.



ఈ నెల 3 నుండి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 13న నామినేషన్ల పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అదే రోజు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఈ నెల 30 న పోలింగ్, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని అన్నారు. కాగా, ఎన్నికల్లో పోటీ చేయదలచిన వారు నామి నేషన్లను ఈ నెల 3 నుండి 10వ తేదీ లోపు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా నియోజకవర్గాలలోని

4 మిగతా 2లో...

c m y k

పరిగి బీజేపీ అభ్యర్థిగా మారుతీ కిరణ్ భూనేటి



నవతెలంగాణ-పరిగి

బీజేపీ గురువారం ప్రకటించిన మూడో జాబితాలో పరిగి అభ్యర్థిగా మారుతీ కిరణ్ భూనేటినిను ప్రకటించింది. మారుతీ కిరణ్ భూనేటి 1979 మార్చి 2వ తేదీన శ్రీమతి వినోదిని, సాయిలు దంపతులకు జన్మించాడు. ఎంబీఏ (బీటెక్) పూర్తి చేశాడు. 1990లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘంలో చేరారు. 1992 రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో ముఖ్య శిక్షక్ ముషీరాబాద్ శాఖలో పనిచేశారు. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్ష హెూదాలో పనిచేశారు. ప్రజా సంగ్రామ యాత్రల్లో కీలక నాయకునిగా పనిచేశారు. ప్రస్తుతం కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా సేవలందిస్తున్నారు. దాంతో పరిగి బీజేపీ టికెట్‌ను ఆ పార్టీ మారుతీకిరణ్‌కు కేటాయించింది.

'కేసీఆర్‌ను ప్రజలు నమ్మరు'



నవతెలంగాణ-చేవెళ్ల

కేసీఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చేవెళ్ల మండల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి, అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని గొల్లపల్లి, ధర్మసాగర్, చేవెళ్ల మండల కేంద్రంలోని వివిధ కాలనీలలో తిరుగుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీమ్ భారత్‌ను గెలిపించాలని, కాంగ్రెస్ తోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాల్లోని ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.2,500లు 4వేల పింఛన్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. పదేండ్లలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్య నారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్దన్‌రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ పద్మమ్మ, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, దవల్ గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, యువజ న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్‌గౌడ్, ప్రభాకర్, పాండు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, గోపాల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరం తహసీల్దార్ కార్యా లయాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హెూళీకేరి గురువారం సందర్శించారు. నేటి నుంచి నామి నేషన్ల ప్రక్రియ కొనసాగు తుండడంతో ఏర్పాట్లను పరిశీలించారు. నేమినేషన్ల సందర్భంగా అభ్యర్థు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచిం చారు. ఆర్డీవో సూరజకుమార్, తహసీల్దార్లు మహమూద్ అలీ, గోపాల్, డీప్యూటీ తాసీల్దార్లు నవత, శేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'కాంగ్రెస్ గెలుపు ఖాయం'



నవతెలంగాణ-పరిగి

కాంగ్రెస్ గెలుపు ఖాయమని డీసీసీ అధ్యక్షుడు, పరిగి అభ్యర్థి రామ్మో హన్ రెడ్డి సతీమణి ఉమా రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగి మండల పరిధిలోని రూప్‌ఖాన్‌పెట్ గ్రామంలో ఇంటింటికీ ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని తెలిపారు. ఉపాధి కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎంతోమంది చదువుకున్న యువకులు ఉద్యోగాలు రాక రోడ్డున పడ్డారని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల నగారా..

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణలో ఏలాంటి ఆటంకాలకు తావువివ్వకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఈ నెల 3 నుంచి ప్రారం భం కానున్న నామినేషన్ల ప్రక్రియ 10వ తేదీ వరకు కొనసాగనుంది. నియోజకవర్గం కేంద్రంగా రెవెన్యూ కార్యాలయాల్లో ఆ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారులు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయత్రం 5 గంటల వరకు దరఖాస్తుల స్వీకరించనున్నారు. ఈ నెల 10వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. 13వ తేదిన దరఖాస్తుల పరిశీలన చేయనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు 15వ తేదీ చివరి గడవు కానుంది. ఈ నెల 30న ఓటింగ్ ప్రక్రియ ఉండనుంది. డిసెంబర్ 3వ తేదిన ఎన్నికల ఫలితాలు వెలుబడనున్నాయి.

నామినేషన్లకు రెడీ అవుతున్న అభ్యర్థులు..

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థిత్వ దరఖాస్తుల ప్రక్రియ సమయం రానే వచ్చింది. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేసుకుంటున్నారు. శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ కావడంతో మొదటి దఫా దరఖాస్తు చేసుకోవడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తోంది. మొదటి సెట్ దరఖాస్తులు ఎక్కువ జనసమికరణ లేకుండా సింపుల్‌గా వేసేందుకు అభ్యర్థులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో అభ్యర్థి నాలుగైదు దరఖాస్తులు చేసేందుకు దరఖాస్తులు ప్రిపేర్ చేస్తున్నారు. దరఖాస్తుల పరిశీలనలో రిజెక్టు అయ్యే అవకాశాలు ఉండటంతో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వేసేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు.

నామినేషన్ల ప్రక్రియతో...
జోరందుకోనున్న ఎన్నికల ప్రచారం

నామినేషన్ల ప్రక్రియతో ఎన్నికల ప్రచారం జోరందుకోనుంది. ప్రస్తుతం ఆయా పార్టీలు డోరు టూ డోరు ప్రచారం చేస్తూ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బహిరంగ సభలతో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. నామినేషన్లు వేసిన తరువాత ఎన్నికల ప్రచారం మరింత జోరందుకోనుంది.

నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని సూచించారు.

జిల్లాలోని మొత్తం ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్లను ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి అనంత రెడ్డి, ఎల్. బి,నగర్ నియోజకవర్గ నామినేషన్లను ఎల్. బి,నగర్ జీహెచ్,ఎమ్.సి జోనల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి పంకజా, మహేశ్వరం నియోజకవర్గానికి సంబంధించి మహేశ్వరం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ సూరజ్ కుమార్ నామినేషన్లు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. అలాగే, రాజేందర్ నగర్ నియోజకవర్గ నామినేషన్లను రాజేందర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి మల్లయ్య, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించి జీహెచ్ఎమ్‌సీ జోనల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ళ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్లను చేవెళ్ళ ఆర్డీఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి సాయిరాం, కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించి కల్వకుర్తి తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీను, షాద్ నగర్ నియోజకవర్గానికి సంబంధించి షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వెంకట మాధవ రావు నామినేషన్లను స్వీకరిస్తారని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.

నామినేషన్ పత్రాలు నింపడంలో తగు సూచనలు, సలహాలు ఇవ్వడానికి ప్రతి కేంద్రంలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు భారతీయ పౌరులై 25 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. నామినేషన్లకు సంబంధించి అవగాహన కలిగి, వాటిని దాఖలు చేసే సమయంలో ఎటువంటి పొరపాట్లు చేయరాదని, లేని పక్షంలో తిరస్కరణకు గురయ్యే ప్రమాదముందని అన్నారు. నామినేషన్ పత్రంలోని ప్రతి కాలం తప్పనిసరిగా నింపాల్సి ఉంటుందన్నారు. ఫారం-2బిలో నామినేషన్ పత్రం సమర్పించాలని, జనరల్ అభ్యర్థులైతే 10 వేలు, ఎస్సీ, ఎస్టీలు అయితే రూ.5 వేల డిపాజిట్ నగదు రూపంలో లేదా చలానా రూపంలో చెల్లించాలని సూచించారు. నామినేషన్ పత్రంతో పాటు 10 రూపాయల నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపర్ పై ఫారం-26 అఫిడవిట్ సమర్పించాలని, క్రిమినల్ కేసులు ఉంటే అట్టి పూర్తి వివరాలు పొందుపరచాలన్నారు. అదేవిధంగా ప్రమాణ పత్రాన్ని అందజేయాలన్నారు. నామినేషన్ రోజు నుండే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరిచి అట్టి ఖాతా నుండే ఎన్నికల ఖర్చు నిర్వహించాలని, ఖర్చు వివరాలు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందజేయవలసి ఉంటుందని కలెక్టర్ సూచించారు.

అంతరాష్ట్ర దొంగలు అరెస్టు

- 240 కిలోల కాపరు వైరు, రూ.లక్షా 89 వేల నగదు, బైక్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మహేశ్వరం ఏసీపీ శ్రీనివాస్
- 34 కేసులను ఛేదించిన పోలీసులు



నవతెలంగాణ-కందుకూరు

నేర చరిత్ర కలిగిన అంతరాష్ట్ర ముఠా దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 240 కిలోల కాపర్ వైర్, లక్షా 89 వేల రూపాయల నగదు, స్పెండర్ ప్లస్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 34 కేసులను ఛేదించారు. ఈ కేసులకు సంబంధించిన వివరాలను మహేశ్వరం ఏసీపీ శ్రీనివాస్ గురువారం కందుకూరు పోలీస్ స్టేషన్‌లో కందుకూరు సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మీడియాకు వెల్లడించారు. కొన్ని రోజుల నుండి మహేశ్వరం, కందుకూరు, పాడి షరీఫ్, యాచారం, ఆదిభట్ల, శంషాబాద్, మొయినాబాద్, చేవెళ్ల మోమినిపేట, పెద్దేముల్, కీసర, చుట్టూ పక్కల గ్రామాల వ్యవసాయ పొలాలలో తరచుగా ట్రాన్స్ ఫార్మర్ దొంగతనాలు జరుగుతున్నాయి. వీటిని ఛేదించడానికి మహేశ్వరం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ చింతమనేని శ్రీనివాస్ ఆదేశాలతో ట్రాన్స్ ఫార్మర్ దొంగలను ఎలాగైనా పట్టుకోవాలని ఒక స్పెషల్ టీం ఏర్పాటు చేశారు. మహేశ్వరం ఏసీబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కందుకూరు ఇన్స్‌పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, పహాడీ షరీఫ్ డిటెక్టివ్ ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ, బాలాపూర్ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ మధు, కందుకూరు సబ్ ఇన్స్‌పెక్టర్ సైదులు టీంగా ఏర్పడ్డారు. కేసు విచారణ చేపట్టారు. ఈ నెల ఒకటో తేదీన సాయంత్రం కందుకూరు మండలం పులిమామిడి గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులు స్పెండర్ ప్లస్ బైక్‌పైన ట్రాన్ ఫార్మర్ విప్పడానికి ఉపయోగించే పరికరాలు కలిగిన బ్యాగుతో తిరుగుతుండగా స్పెషల్ టీం చాకచక్యంగా వారిని పట్టుకుంది. లియాఖత్ షేక్, మహమ్మద్ సువాలేలను పట్టుకున్నారు. వీరిపై గతంలో కేసులు ఉన్నాయి. లియాఖత్ షేక్ ఏటీఎం దొంగతనం కేసులో జైలుకు వెళ్లాడు. మరోకరు జేసీబీ దొంగలించిన కేసులో జైలుకు వెళ్లాడు. ఇద్దరు నేరస్తులు జైలు నుంచి బయటకు వచ్చాక ట్రాన్స్‌ఫార్మర్‌లను దొంగలించాలనీ నిర్ణయించుకున్నారు. ట్రాన్స్ ఫార్మర్‌ను విప్పడానికి కావలసిన పరికరాలను హైదరాబాద్‌లో కొనుగోలు చేశారు.

ఇంద్రానగర్ ఆదిభట్ల పీఎస్ పరిధిలో కిరాయి రూంలో ఉంటున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ లను దొంగిలించడానికి కందుకూరు చౌరస్తాలో ఒక స్పెండర్ ప్లస్ బైక్ నీ దొంగలించి ఒక ఫేక్ నెంబర్ ప్లేట్ వేసుకొని వ్యవసాయ పొలాలలో 47 ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ దొంగిలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. వీరిని బుధవారం అరెస్టు చేశారు. వీరి నుంచి సుత్తి, స్క్రూ డ్రైవర్, కటింగ్ ప్లేయర్, అక్సర్ బ్లేడు, స్పానర్ పానలు, వైర్ కట్ట, కొడవలి, తాడు, ట్రాన్స్ ఫార్మర్ పరికరాలు, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

ఓట్ల ముచ్చట్లు

కొత్త చిగురు

మనమంతా ఒకే జాతి
చెట్టుకింద కూర్చొని
వేరు వేరు కులాలంటూ
కొమ్మలుగా విడిపోయి
ఆ చెట్టు వేర్లనిండుగా పారేది
ఎర్రని రక్తం అని మర్చిపోయాం
అప్పుడప్పుడు నాకు అనిపిస్తుంటుంది
పుస్తకాల పురిట్లోనే
ప్రజాస్వామ్యం ఆత్మహత్య చేసుకుందని
నాగరికత నడివీధిలో కూర్చుని
నాలుగు పేజీలు చదివావు కదా
కాస్తయినా సిగ్గుండక్కర్లా
నా కులం, నీ కులం అంటూ
నిందలు వేసుకోవదానికి
నిలబడి అన్యాయాన్ని ప్రశ్నించ లేనివాడు
పార్టీల పక్కలోనే చేరుతాడు కాబోలు
కళ్ళు నాలుగింతలు చేసుకొని చూడు
ఎవడి స్వార్థాల ఊసులో
సంకెళ్ళేసుకున్నావో
నువ్వు నీలా బతక లేనితనం ఏదో
నీ పై దాడి చేస్తుందని తెలుసుకో
న్యాయాన్యాయాలు బేరీజు వేయకుండా
చేస్తున్న ప్రతి దాన్ని గుడ్డిగా
సమర్థించే నీ అంధత్వానికి
నిన్ను నువ్వు తూకం వేసుకుని
రోజికటోస్తుంది
అర్ధరూపాయి కూడా తూగని
నీ అంతరంగం గోడలు తెరిచేలోపే
అన్యాయాలు ఆకాశానికి
నిచ్చెన కడతాయి
అణచివేత దేహాల మీద అంగానికో
గాయం ఎర్రగా పాడుతుంది
ఆఖరి మాటగా అందరం
ఒక్కటే అని నువ్వు చెప్పేలోపే
నువ్వు గీసిన కులం
గీతల మీద అడ్డుగోడలన్ని
అంతస్తులై నిన్ను అవతలికి విసిరేస్తాయి
చూసావు నువ్వేసిన పునాదుల మీద
పరువు హత్యలు
సమాధులు కట్టుకున్నాయి
చదువు సంస్కారాన్నే కాదు
సహాయాన్ని కూడా
ఆలోచనగా మిగిల్చింది
ఇప్పుడైనా మించిపోయిందేమీ లేదు
మనం మనుషులని గుర్తు చేసుకొని
మళ్ళీ మొదలుపెడదాం
మట్టి కొట్టుకు పోయిన
మానవత్వాన్ని వ్యక్తిత్వంలో
చిగురింపచేద్దాం

- పి.సుష్మ

బీఆర్ఎస్, బీజేపీలను చిత్తుగా ఓడించాలి

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి. విక్రమ్‌కుమార్



నవతెలంగాణ-శంషాబాద్

ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలతో ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బీఆర్ఎస్, బీజేపీలను చిత్తుచిత్తుగా ఓడించాలని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి. విక్రమ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన శంషాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నా రని విమర్శించారు. రైతులకు ఇచ్చేది తక్కువ ప్రచారం ఎక్కువన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక్క పథకం సక్రమంగా అమలు చేయలేదన్నారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ పథకం శంషాబాద్ లో అమలు కాలేదన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు కూలిన తీరు తెలంగాణ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ఇంత అసమర్థత గతంలో ఏ ప్రభుత్వం చూపలేదన్నారు. ఎన్నికల జిమ్మిక్కులు ఎల్లకాలం పని చేయలేవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఘటనపై ముఖ్యమంత్రి కేసీఆర్ నేటి వరకు పరిశీలించలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ధరణి పేరుతో రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 30శాతం ఉన్న కౌలు రైతులను నడిరోడ్డు మీద నిలబెట్టిన కేసీఆర్‌కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టుల పోటీ పరీక్షలు సక్రమంగా నిర్వహించే చేతగాని సీఎం రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. కార్పొరేట్ శక్తులను సంపదను దోచిపెడుతూ ప్రజల మధ్య మత వైశ్యామ్యాలను రేపుతున్న బీజేపీని ఓడించాలని కోరారు. భూస్వామ్య పెత్తందారి కుటుంబ పాలన సాగిస్తున్న బీఆర్ఎస్, మతోన్మాద బీజేపీలను కాకుండా లౌకిక పార్టీలను గెలిపించాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌కే మూడోసారి అధికారం

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎలుగని ప్రభాకర్ గౌడ్



నవతెలంగాణ-శంషాబాద్

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ము చ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎలుగని ప్రభాకర్‌గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సుల్తాన్‌పల్లి గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాయని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, రైతుబంధు, రైతుబీమా వంటి అద్భుత పథకాలు ప్రవేశపెట్టాలని అన్నారు. ఆసరా పింఛన్లు, దళిత బంధు బీసీ బంధు, మైనార్టీ బంధు వారి జీవితాలలో వెలుగులు నింపాయన్నారు రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, పెంచిన పింఛన్లు వంటి అనేక రకాల లబ్ది వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేకూరుతుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ అడ్రస్ గల్లంతై లక్ష మెజారిటీతో ప్రకాష్‌గౌడ్ గెలుస్తారని తెలిపారు. ఈసారి ప్రభుత్వంలో ప్రకాష్‌గౌడ్ మంత్రి కావడం ఖాయం అన్నారు. ప్రజలు ఆలోచించి అధికార బీఆర్ఎస్‌కి ఓటేసి గెలిపించాలని, ప్రతిపక్ష పార్టీలకు వేస్తే వృధా అవుతుందని తెలిపారు.

రెండు బైక్‌లు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన కొత్తపల్లి గ్రామ సమీపంలో గురువారం జరిగింది. శంకర్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంతం అప్పగూడ గ్రామానికి చెందిన సురేష్ (35) కొత్తపల్లి మీద స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఎదురుగా వచ్చిన బైక్ అతన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-షాబాద్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వరెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని మాచన్‌పల్లి గ్రామానికి చెందిన బోడ బుగ్గరాములు (38) షాబాద్ నుండి ఇంటికి వెళుతున్నాడు. ఈ క్రమంలో బైక్ అదుపుతప్పి షాబాద్ చౌరస్తా సమీపంలో గల ఫినిషింగ్‌కు తగిలి తీవ్ర గాయాలయ్యాయి. బాదితుడిని చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అసంతృప్తిలో కాంగ్రెస్ శంషాబాద్ మండల అధ్యక్షుడు

- ముఖ్య కార్యకర్తల సమావేశానికి డుమ్మా
- జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు టికెట్ రాలేదని కారణంతో దూరం
- కీలక దశలో అలకపై కార్యకర్తల్లో అసంతృప్తి



నవతెలంగాణ-శంషాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు నేటి నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభమవుతున్నది. ఆయా పార్టీలు తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నాయి. ప్రచారానికి సమయం కేవలం 25 రోజులు మాత్రమే ఉంది. ఇలాంటి కీలక దశలో కీలక నాయకులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటే ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగలడం ఖాయం. పంట వేసేటప్పుడు లేదా కోత కోసేటప్పుడు అలిగి ఎలుగులో పడితే అసలు ఒకే మోసం వస్తుంది. ఇలాంటి పరిస్థితి శంషాబాద్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడికి వర్తిస్తుంది.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో..

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బి.జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ పార్టీ కార్యక్రమాలను ముందు ఉండి నడిపించారు. ఆయన వెంట టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు పి.ఎస్. సంజయ్ యాదవ్, ఉపాధ్యక్షులు కోటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌ముదిరాజ్, శంషాబాద్ మాజీ ఉపసర్పంచ్ శంషాద్దీన్, పెద్దతుప్ర తాండ సర్పంచ్ హస్లీ రాములు, జాంగిర్ ఖాన్ వంటి వాళ్ళు ఆయన వెంట ఉండి పార్టీ పటిష్టత కోసం కృషి చేశారు. అయితే రాజేంద్రనగర్ టికెట్‌ను అధిష్టానం మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్‌కు కేటాయించింది. కాంగ్రెస్ అధిష్టాన నిర్ణయాన్ని అందరూ స్వాగతించారు. అందుకు మద్దతుగా సమావేశం ఏర్పాటు చేసుకొని ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని కూడా ప్రకటించారు. కానీ పెద్ద షాపూర్ ఎస్వీఆర్ గార్డెన్‌లో జరిగిన కాంగ్రెస్ శంషాబాద్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి శేఖర్‌యాదవ్ డుమ్మా కొట్టారు. దీంతో ఈ విషయం చర్చనీయాంశమైంది. జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు టికెట్ కేటాయించనం దుకు ఆయన పార్టీ కార్యక్రమానికి దుమ్ము కొట్టినట్లుగా తెలుస్తున్నది.

ప్రచారానికి కేవలం 25 రోజులు

ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన కీలక నాయకులు ప్రచారానికి దూరంగా ఉండటం పట్ల కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కస్తూరి నరేందర్ ముదిరాజ్ పార్టీ నాయకునిగా మణికొండ మున్సిపల్ చైర్మన్ గా సుదీర్ఘకాలం సర్పంచ్‌గా అనేక అనుభవాలు గల ఆయనను పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే స్వాగతించాల్సిన వారు దూరంగా ఉండటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

అన్ని తానే..

మండల పరిధిలోని నర్కూడ గ్రామ ఉపసర్పంచ్, పార్టీ మండల అధ్యక్షులుగా శేఖర్‌యాదవ్ ఉన్నారు. అయితే సొంత గ్రామంలో కాంగ్రెస్ కంటే బీజేపీ, బీఆర్ఎ స్‌లు అధిపత్యంలో ఉన్నాయి. చౌదర్‌గూడలో కాంగ్రెస్ నాయకులు అధికార పార్టీలో చేరారు. సంవత్సరం పైగా సొంత గ్రామంతో పాటు చౌదర్‌గూడ ఇతర చుట్టుపక్కల గ్రామాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయలేదు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లాంటి నాయకుల దృష్టిలో పడాలనే ఉద్దేశంతో ప్రచార కార్యక్రమాలకి అధిక ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. దీంతో మండలంలో కాంగ్రెస్ బలహీనపడే పరిస్థితి వచ్చింది. దాన్ని నిలబెట్టుకునేందుకు ఆయన ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు.

కాంగ్రెస్ రావాలని, గెలవాలనే తపన సాధరణ ప్రజలలో బలంగా ఉన్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సంకేతాలతో ప్రజల్లో కూడా అంచనాలు పెరిగాయి. కస్తూరి నరేందర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడం కూడా ఈ ప్రాంతంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంతో పని చేయడానికి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే దీమాతో ఉన్న ఈ కీలక దశలో పార్టీ మండల అధ్యక్షులు ప్రచారానికి దూరంగా ఉండడం పట్ల క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రాష్ట్రంలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడానికి దోహదపడతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. గురువారం కాటేదాన్ లోని బంగారు మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గం అభివృద్ధి తమతోనే సాధ్యం అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌గౌడ్, రాఘవేందర్, వెంకటేష్, నర్సింగ్, రాజు, గట్టయ్య, జయప్రకాష్, సోమ శ్రీనివాస్ గుప్తా, జైపాల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు అందరూ సహకరించాలి

- తాండూర్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-తాండూరు

కాంగ్రెస్ గెలుపునకు అందరూ సహకరించాలని తాండూర్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి కోరారు. పట్టణ కేంద్రంలోని సాయిపూర్‌కు చెందిన బంటు మల్లప్ప, అతని అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. కోటిపల్లి మండలంలోని హిందోల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్ లో మనోహర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ తీసుకొచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. తాండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేసేందుకు కార్యకర్తలు, నాయకులు పూర్తిస్థాయిలో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

- తాండూరు ఎన్నికల అధికారి, ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

నవతెలంగాణ-తాండూరు

జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని తాండూరు ఆర్డీవో ఎన్నికల అధికారి ఎం శ్రీనివాసరావు అన్నారు. గురువారం తాండూర్ పట్టణ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల సెక్టోరల్ అధికారులకు, తహసీల్దార్లకు ఎన్నికల ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు-ఎన్నికలకు కేటాయించిన సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో కనీస సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యుత్ సౌకర్యం, ర్యాంపు, మరుగుదొడ్లు, తాగునీరు, కాంపౌండ్ వాల్ తదితర సదుపాయాల గురించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు సీసీ కెమెరా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శేఖర్‌గౌడ్, ఏవో మహేష్‌గౌడ్, తహసీల్దార్లు తారాసింగ్, కిషన్, వెంకటస్వామి, మునీరుద్దీన్, నాయబ్ తహసీల్దార్ విజయేందర్, గిర్దావర్ రాజురెడ్డి, బాల్‌రాజ్, సీనియర్ అసిస్టెంట్ మాణిక్‌రావు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శుక్రవారం | నవంబర్ 03 2023 | www.navatelangana.com

కారు గుర్తుకే ఓటేద్దాం-బీఆర్ఎస్‌నే గెలిపిద్దాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీ
- పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-చందానగర్

'కారు గుర్తుకే ఓటేద్దాం-బీఆర్ఎస్‌నే గెలిపిద్దాం' అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్‌లో గల రేణుక ఎల్లమ్మ అమ్మ దేవాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం ఆదర్శ్‌నగర్, నెహ్రూ నగర్, గోపి నగర్, బాపు నగర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను మళ్లీ గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

చేవెళ్ల బీజేపీ అభ్యర్థిగా కేఎస్ రత్నం



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల బీజేపీ టికెట్ కేఎస్ రత్నంకు ఆ పార్టీ కేటాయించింది. గురువారం విడుదల చేసిన మూడో జాబితాలో చేవెళ్ల టికెట్ కేఎస్ రత్నంకు దక్కింది. ఇటీవలె ఆయన బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. ఈ క్రమంలో ఆయనకు టికెట్ దక్కింది.

బీఆర్ఎస్‌లో ఉన్న కేఎస్ రత్నం ఆ పార్టీ నుంచి టికెట్ రాకపోవడంతో బీజేపీలో చేరారు. ఆయన టీడీపీ హయాంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేశారు. ఆ తర్వాత చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 2014 ఎన్నికల బరిలో నిలిచారు. అదే ఏడాది కాంగ్రెస్ నుంచి బరిలో కాలే యాదయ్య గెలుపొందారు. ఆయన కూడా గెలిచిన తర్వాత బీఆర్ఎస్ చేరిపోయారు. బీఆర్ఎస్ 2018లో యాదయ్యకు అధిష్టానం అవకాశం ఇవ్వడంతో రత్నం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. 2019 చేవెళ్ల లోక్సభ ఎన్నికల ముందు మళ్లీ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం మరోసారి ఎమ్మెల్యే యాదయ్యకు రత్నంకు మధ్య బీఆర్ఎస్‌లో తీవ్ర పోటీ నెలకొంది. బీఆర్ఎస్ అధిష్టానం మరోసారి ఎమ్మెల్యే యాదయ్య వైపే మొగ్గు చూపడం.. ఆయనకే టికెట్ ఇవ్వడంతో రత్నం పార్టీ మారడం తప్పని పరిస్థితి ఏర్పడింది. దాంతో ఆయన బీజేపీలో చేరారు. ఆ పార్టీ కేఎస్ రత్నంకు టికెట్ కేటాయించింది. ఈయనకు బీజేపీలో టికెట్ ఇప్పించడంలో చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు. చేవెళ్లలో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో త్రిముఖ పోరు నెలకొననుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థిగా తోకల శ్రీనివాస్ రెడ్డి

- పార్టీ కార్యకర్తల్లో సంబురాలు



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ విప్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని ఆ పార్టీ ప్రకటించింది. గురువారం జనతా పార్టీ విడుదల చేసిన మూడో లిస్టులో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి తోకల శ్రీనివాస్ రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈ విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తోకల శ్రీనివాస్‌రెడ్డి నివాసానికి చేరుకొని బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి అవకాశం ఇచ్చిన పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసే తన విజయానికి దోహదపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జనార్ధన్, బుచ్చిరెడ్డి, పాండు, బాబు, మహేందర్, గణేష్ ,శివ, తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.3 లక్షలు పట్టివేత

- పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో గురువారం వినాయక చౌక్ దగ్గర తనిఖీల్లో ఒక వ్యక్తి దగ్గర రూ.మూడు లక్షలు పట్టుకున్నట్టు తాండూర్ పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. అట్టి డబ్బుకు సరైన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసిన స్క్రీనింగ్ కమిటీకి అప్పగించినట్టు తెలిపారు. అందరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

నేటి నుంచే నామినేషన్ల పర్వం

- చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం
- 10వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్స్ స్వీకరణ
- నవంబర్ 13న స్క్రూట్నీ, 15న గుర్తుల కేటాయింపు
- ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి
- అభ్యర్థితో ఐదు మందికి అనుమతి



నవతెలంగాణ-చేవెళ్ల

నేటి నుంచి చేవెళ్ల అసెంబ్లీకి సంబంధించిన అభ్యర్థుల నామినేషన్స్ ప్రక్రియ మొదలవుతుందని, ఉదయం 10గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు అధికారులు స్వీకరిస్తారని చేవెళ్ల అసెంబ్లీ -53 ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయి రాం మీడియాకు తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ నెల 3వ తేదీ నుండి 10 తేదీ సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని పేర్కొన్నారు. మధ్యలో వచ్చే ఒక ఆదివారం సెలవు దినంగా ఉంటుందని తెలిపారు. అభ్యర్థి వెంట నలుగురు మాత్రమే కార్యాలయంలోకి నామినేషన్ వేసేందుకు రావాలని తెలిపారు. నామినేషన్ కార్యా లయం నుండి 100 మీటర్ల వరకు నిషేధాజ్ఞలు ఉంటాయని, కేవలం అభ్యర్థికి సంబంధించిన వారిని మాత్రమే లోపలికి అనుమతిస్తామని, మిగతావారు 100 మీటర్లకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యాలయం ఆవరణ వెలుపల మీడియా గ్యాలరీ ఏర్పాటు చేస్తామని ఎప్పటికప్పుడు సాయంత్రం మూ డు గంటల వరకు నామినేషన్స్ పూర్తి సమాచారాన్ని మీడియా ద్వారా అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా ఆన్‌లైన్‌లో కూడా ఆయా నామినేషన్స్ పత్రాలను ఉంచుతామని తెలిపారు. ఈ నెల 13న స్క్రూట్నీ ఉంటుందని చెప్పారు. మొత్తం 298 పోలిం గ్ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో 57 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించినట్లు చెప్పారు. ఇందులో 50 నాలుగు మండలాలో, 7 నవాబ్‌పేట్ పోలింగ్ కేంద్రాలలో వీడియో ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను చిత్రీకరిస్తామని చెప్పారు. ఈనెల 15న గుర్తులు ప్రకటిస్తామని చెప్పారు.

నగదు, మద్యం పట్టివేత

ఇప్పటి వరకు రూ.2 కోట్ల 90 లక్షల నగదును పట్టుకున్నట్టు చెప్పారు. ఇక మద్యం విషయానికి వస్తే 456.919 లీటర్లు పోలీసులు పట్టుకోగా ఎక్సైజ్ శాఖ 5493.6 లీటర్స్ పట్టుకున్నారు.అలాగే 6473.4 లీటర్ల బీర్లు కేసులు పోలీస్ శాఖ నమోదు చేయగా, కేసులు ఎక్సైజ్ శాఖ చేసింది. ఈ మీడియా సమావేశంలో తహసీల్దార్ కృష్ణయ్య, సురేందర్, చిన్న అప్పలనాయుడు, జయరాం, గౌతమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్‌తో పాటు జత పర్చాల్సిన పత్రాలు, సూచనలు

1. నామినేషన్ ఫారం -2 B. (అన్ని కాలములు పూర్తిగా నింప వలెను)
2. రూ.10/- నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపర్ పైన నోటరీ అఫిడవిట్ ఫారం - 26 (అన్ని కాలాలు పూర్తిగా నింపవలెను).
3. 2 స్టాంపు సైజు ఫోటోలు (2X2.5 సెంటి మీటర్లు).
4. డిపాజిట్ పైకం రూపాయిలు 10,000/- జనరల్ కేటగిరి రూపాయిలు 5,000/- ఎస్సీ, ఎస్టీ, కేటగిరి (కుల ధ్రువీకరణ పత్రంతో సహా)
5. పోటీ చేసే అభ్యర్థి వేరే నియోజక వర్గం నకు చెందిన ఓటరు నట్లయితే సంబంధిత ఈ ఆర్వో నుంచి ఓటరు ధ్రువీకణ పత్రం.
6. నామినేషన్ వేసే రోజుకు ఒక రోజు ముందుగా జాతీయం చేయబడిన బ్యాంకు నందు తెరిచిన బ్యాంకు అకౌంట్ వివరాలు, మొదటి పేజి జిరాక్స్ కాపీ సమర్పించాలి.
7. జాతీయ లేదా రాష్ట్ర గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థి అయితే ఒక ప్రతిపాదిత ఓటరు.
8. ప్రతిపాదిత ఓటరు ఖచ్చితంగా ఈ నియోజకవర్గంనకు సంబంధించిన ఓటరై ఉండాలి.
9. గుర్తింపు పొందని పార్టీ అభ్యర్థులు, స్వతంత్రులుగా పోటీ చేసి అభ్యర్థులకు 10 మంది ప్రతిపాదిత ఓటర్లు ఉండాలి.
10. ఫారం-26 నందు ఐటెం 8 వర్తించు అభ్యర్థి అయితే ప్రభుత్వ బకాయిలు లేనట్లు సంబంధిత అధికారితో జారి చేయబడిన ధ్రువీకరణ పత్రం.
11. గుర్తింపు పొందిన జాతీయ / రాష్ట్ర పార్టీ అభ్యర్థి అయినట్లయితే ఫారం - ఏ, ఫారం బీ లు సమర్పించాలి.

కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మి మోసపోకండి

- బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి , ఎమ్మెల్యే కాలే యాదయ్య



నవతెలంగాణ-నవాబ్‌పేట్

మాయ మాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మి మోసపోవద్దని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలే యాదయ్య కోరారు. గురువారం నవాబుపేట మండలంలోని ముబారక్ పూర్ గుబ్బడి ఫతేపూర్, నారే గూడ, చించల్ పేట్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. తనను మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మర్పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు. వికారాబాద్ ఎమ్మెల్యేగా తమ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.

'మూడోసారి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీని గెలిపించుకుందాం'

నవతెలంగాణ-చందానగర్

శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా మూడోసారి అరికెపూడి గాంధీనే గెలిపించుకుందామని చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని వేమన వికర్ సేక్షేన్ కాలనీలో గురువారం ఆమె ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గాంధీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అన్నారు. మళ్లీ తననే గెలిపించాలని కోరారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
శుక్రవారం | నవంబర్ 03 2023 | www.navatelangana.com

'కార్యకర్తలే పార్టీకి బలం'



నవతెలంగాణ-పరిగి

కార్యకర్తలే పార్టీకి బలం అని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగి పట్టణ కేంద్రంలోని కెఎంఆర్ నివాసంలో మహమ్మదబాద్ మండలం మంగంపేట్ గ్రామం నుండి బీఎస్పీ పార్టీ , కాంగ్రెస్ పార్టీ నుంచి 50 మంది, దోమ మండలం బాసుపల్లి గ్రామం నుంచి 10 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు ముజాహిద్పూర్ గ్రామానికి చెందిన కుల్కచర్ల మండల దళిత మోర్చా అధ్యక్షులు ఎదిరె శ్రీనివాస్, బిజెపి , కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి వలసలు పెరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దోమ జడ్పీటీసీ నాగిరెడ్డి, ఎంపిటిసి రాములు ,షఫీ, భగవంత్ రెడ్డి, పులి శ్రీనివాస్, 3వార్డు సభ్యులు హరీష్వర్ రెడ్డి, నాయకులు కుందెల .శ్రీకాంత్, కుర్వ చిన్న మల్లయ్య, యాదయ్య, రాములు , తిరుమలేష్ , సినాసి .నరేష్ , చాకలి .చిన్న నర్సయ్య , జంగయ్య.మాసని పెంటయ్య, డప్పు ప్రవీణ్, తానెం కృష్ణ, తానెట ఆంజనేయులు, జిల్లెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భర్త గెలుపు కోసం భార్య ప్రచారం



- **కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం**
- **బీఆర్ఎస్ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్‌రెడ్డి సతీమణి ప్రతిమరెడ్డి**

నవతెలంగాణ-దోమ

కొప్పుల కుటుంబం లక్ష్యం నిరుపేదలకు సేవ చేయడం ఆపదలో ఉన్న వారికి అండగా నేనున్నానంటూ.. మీ ముందుకు మీ ఇంటిలోనే ఒక సభ్యునిగా కలిసిమెలసి ఉండే మీతోటి తమ్ముడు, అన్న, నా భర్త పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమ రెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు.



దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. తెలంగాణలో అమలవుతున్న రైతు బందు, రైతుబీమా, దళితబంధు, బీసీబందు, మైనార్టీ బందు, కేసీఆర్ కిట్లు, షాదీముబారక్, కల్యాణలక్ష్మి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం లాంటి పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. పరిగి నియోజకవర్గం అభివృద్ధి మహేశ్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. పరిగిలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి నర్సింలు, గురుచరణ్, ప్రకాష్‌రెడ్డి, దస్తయ్య, బాలయ్య, నర్సింలు, గురు గౌడ్, చెన్నయ్య, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఖబర్దార్ కాంగ్రెస్ బీసీ నాయకుల్లారా

బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు



నవతెలంగాణ-తాండూరు

నిక్కాసైనా బీసీలందరూ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వెంబడి ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ యువజన సంఘం నాయకులు అన్నారు. కాంగ్రెస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బీసీల కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తిత్వం గల వ్యక్తి అలాగే దశాబ్దాలుగా నోచుకోనటువంటి బిసి సమీకృత భవనం మంజూరు చేయడం జరిగిందన్నారు. బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సమచిత స్థానం ఇస్తూ అన్ని వర్గాలకు ఒకలా చూస్తున్న వ్యక్తి గౌరవ ఎమ్మెల్యే అని తెలిపారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ వెంకన్న గౌడ్, బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి చంటి యాదవ్, మంబాపూర్ సర్పంచ్ శ్రావణ్, బిసి నాయకులు యోగానంద్, చెన్ బసప్ప,రజక నరసింహ, బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కృష్ణ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

'టీఆర్ఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొంటాం'

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, యువత 40మంది గురువారం జిల్లా డీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలకు పకడ్బదీంగా ఏర్పాట్లు



- **రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిమ సింగ్**

నవతెలంగాణ-చేవెళ్ల

నేటి నుంచి నామిషన్ల స్వీకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. గురువారం చేవెళ్లలోని డిస్ట్రీబ్యూషన్ కేంద్రాన్ని, చేవెళ్ల ఆర్డీవో కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ ప్రతిమ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు చేశామన్నారు. నియోజకవర్గంలో 298 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. చేవెళ్ల అర్డీవో సాయిరాంను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారా ఇంజనీరింగ్ కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన్నట్లు వెల్లడించారు. చేవెళ్ల నామినేషన్



కేంద్రానికి 100 మీటర్ల దూరంలో భారీ కేడ్లు ఏర్పాటు చేశామన్నారు. 417 వీవీ ప్యాట్లు, 372 సీయూలు, 372 బీయూలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రం సమీపంలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రం, రిసెప్షన్ సెంటర్ ఆర్మీ మైసమ్మ దేవాలయం సమీపంలో ఉన్న లార్డ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో 23 సెక్టర్లు ఉన్నాయన్నారు. 1066 మంది ఆఫీసర్లకు శిక్షణ పూర్తి చేశామన్నారు. ర్యాలీ, సభల ఏర్పాటుకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. 48 గంటల ముందు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

గడప గడపకూ బీఆర్ఎస్ ప్రచారం

ఎంపీటీసీ బందయ్య



నవతెలంగాణ-కోట్‌పల్లి

కోట్‌పల్లి మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో బీఆర్ఎస్ ప్రచారంలో భాగంగా గడపగడపకూ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బోయిని వీరేశం, సోషల్ మీడియా అధ్యక్షులు రమేష్, మైనార్టీ అధ్యక్షులు హుస్సేన్, రైతుబంధు అధ్యక్షులు గోపాల్, పార్టీ గ్రామ అధ్యక్షుడు వీరేశం, నర్సింలు గుప్త తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఏఎస్ఐ సూర్య నారాయణ చారి

నవతెలంగాణ-దోమ



ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని దోమ ఏఎస్ఐ సూర్య నారాయణ చారి అన్నారు. గురువారం దోమ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామస్తులకు, వాహనదారులకు ట్రాఫిక్, వాహనాల డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. వాహనం వెంట పత్రాలు పెట్టుకోవాలని సూచించారు. తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించండి

సర్పంచ్ వెంకటేష్ యాదవ్



నవతెలంగాణ-కోట్‌పల్లి

బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని సర్పంచ్ వెంకటేష్ యాదవ్ అన్నారు. గురువారం కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌కు మరో సారి అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ముందుందని తెలిపారు. రాష్ట్రం ఏదో ఒక విధంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్ రెడ్డి, వార్డు మెంబర్ నాగిరెడ్డి, షాకీర్, నాయకుల నరేందర్‌రెడ్డి, అశ్విన్‌రెడ్డి, పెంటయ్య, శ్రీకాంత్, విజయ్ కుమార్, రవి, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, భీమయ్య, సుధాకర్‌రెడ్డి, పురుషోత్తం, లక్ష్మయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన పరంగల్ల నర్సింలు తల్లి పరంగల్ల పోచమ్మ అనారోగ్య కారణంగా మృతిచెందింది. విషయం తెలుసుకొన్న దోమ జడ్పీటీసీ నాగిరెడ్డి వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కె.రుక్మయ్య గౌడ్, గ్రామ బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, పొట్ట సాయిలు, ఎర్ర అంజీలయ్య, యండి.ఖదీర్, ఎండీ.మున్ను, గుర్క రాములు, జి.శ్రీనివాస్, మైబు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE CUM ADDITIONAL METROPOLITAN SESSIONS JUDGE AT : L.B.NAGAR, RANGA REDDY DISTRICT

I.A. NO. 866 OF 2022 IN O.S.NO.1552 OF 2022

Between:
Katna @ Alli Sumithra Devi& another. ... Plaintiffs

AND

Alli Mallaiah& Others ...Defendants

NOTICE/SUMMONS

D7. K. Prakash Reddy S/o K. Shiva Reddy, Aged about 55 years, Occupation: Pvt.Employee, R/o LIG-704, KPHB Colony, Hyderabad.
D8.Mr. Johngir Mohd S/o Mohd Aziz, Aged about 48 years, Occupation: Business, R/o H.No.6-3-1240/66, MS Maqt, Hyderabad.

Please take notice/Summons that the above named plaintiffs have filed the suit for partition and separate possession. As per the direction of the Hon'ble court the plaintiff publishing the notice in I.A. No. 866 of 2022 in O.S. No.1552 of 2022 and it is posted on 15-11-2023 for your appearance.

Therefore, make it convenient to present yourself either in person or through an advocate before Hon'ble IX Additional District Judge Cum Additional Metropolitan Sessions Judge's Court at LB Nagar at 10.30am failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
T. VENKATESHWAR RAO,
Advocate
Mobile: 97039 81344
(COUNSEL FOR THE PLAINTIFFS)

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, R.R. DISTRICT, AT : CHEVELLA

O.S.NO. 564 OF 2023

Between:
1. **Sri. Kummarikuntla Yadaiah,** S/o. Late Chandraiah, Aged about 56 years, Occ: Agril, R/o. H No.2-91, Amdapur village, Moinabad Mandal, Ranga Reddy District
2. **Sri. Kummarikuntla Jangaiah,** S/o. Late Chandraiah, Aged about 54 years, Occ: Agril, R/o. H No.2-91/3, Amdapur Village, Moinabad Mandal, Ranga Reddy District.
3. **Sri. Kummarikuntla Devendar,** S/o. Late Chandraiah, Aged about 40 years, Occ:Agril, R/o. H.No.2-65, KethireddyPally Village, Moinabad Mandal, Ranga Reddy District. ...Plaintiffs

AND

1. **Durgam Venkatesh** S/o Mallaiah, Aged about 47 yrs, Occ: Agril, R/o. H.No.1-1, Kasimbowli, Moinabad Mandal, Ranga Reddy District.
2. **All Concerned.** ...Defendants

To,
All Concerned

Please take notice that above named Plaintiffs filed the above case for Declaration to declare the plaintiffs are the only legal heirs of deceased Late Madypaga @ Kummarikuntla Manemmawho died on 25-10-2020.

Hence, anybody have any objection to appear in the said court either in person or by advocate on 20-11-2023 at 10-30 AM for filing any objections from any one and if no objections are received from any one the matter will be decided on merits as per law.

(By order of the court)
Sd/-
BALAKRISHNA UPPUNANTHALA
Advocate
Office At : Plot No.6,Road No.8 Madhura Nagar Colony, B.N.Reddy Nagar,Hyderabad – 58.
Cell: 9177952356.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE CUM ADDITIONAL METROPOLITAN SESSIONS JUDGE AT: L.B. NAGAR, RANGA REDDY DISTRICT

O.S.No.1552 of 2022

Between:
Katna @ Alli Sumithra Devi & another. ... Plaintiffs

AND

AlliMallaiah& Others ...Defendants

NOTICE/SUMMONS

D6. T.Venkata Shiva Reddy S/o T.Thirumala Reddy, Aged about 63 years, Occupation: Business, R/o D.No.540, Vivekananda Nagar Colony.Kukatpally, Hyderabad.
D7. K. Prakash Reddy S/o K. Shiva Reddy, Aged about 55 years, Occupation: Pvt.Employee, R/o LIG-704, KPHB Colony, Hyderabad.
D8.Mr. Johngir Mohd S/o Mohd Aziz, Aged about 48 years, Occupation: Business, R/o H.No.6-3-1240/66,MS Maqt, Hyderabad.

Please take notice/Summons that the above named plaintiffs have filed the suit for partition and separate possession. As per the direction of the Hon'ble court the plaintiff publishing the notice in O.S. No.1552 of 2022 and it is posted on **15-11-2023** for your appearance.

Therefore, make it convenient to present yourself either in person or through an advocate before Hon'ble IX Additional District Judge Cum Additional Metropolitan Sessions Judge's Court at LB Nagar at 10.30am failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
T. VENKATESHWAR RAO,
Advocate
Mobile: 97039 81344
(COUNSEL FOR THE PLAINTIFFS)

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT : AT : L.B.NAGAR

O.S. NO. 1536 OF 2022

Between :-
Smt. Konda Sarojini and others .....Plaintiffs

AND

YenuguJaihind Reddy and others .....Defendants

To
1. Smt. K. Laxmi W/o late K. Srinivas Reddy, (D-2)
Aged about 65 years, Occ: Household, R/o H.No. 3-57/3, Shankarpally Village and Mandal, Ranga Reddy District
2. Smt. YenuguTaramma W/o late Y.Narsimha Reddy (D-3)
Aged about 60 years, Occ: Housewife, R/o H.No. 1-2-173, Domalguda, Hyderabad

NOTICE/SUMMONS

Whereas the above named Plaintiffs have filed the above suit bearing OS No. 1536 of 2022 against you and others for partition and separate possession of the suit schedule property and for declaration of the registered documents as null and void and not valid and not binding upon the plaintiffs and the same is posted to 23-11-2023 for your appearance. You are hereby directed to appear before the Hon'ble court either in person or through an Advocate duly instructed on **23-11-2023 at 10-30 A.M.,** failing which the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
P.MADHUSUDHAN REDDY
B.Com., L.L.B., (CS)
Advocate
Flat No. G-6, Om Chaitanya Samrudhi Apartments, beside New Horizon High School, Langer House, Hyderabad.
Cell No. 9849564092

IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE.R.R.DIST AT: IBRAHIMPATAN

E.P.NO.12 OF 2023 IN O.S.NO.146 OF 2020

Between:
M/s.AVC Homes Pvt.Ltd ......Decree Holder

AND

D.Bharathamma & others .....Judgment Debtors

To,
1)Devarakonda Bahrathamm W/o.late Ramulu, aged 50 years
2)Devarakonda Bhaskar S/o.late Ramulu, aged 34 years
3)Devarakonda Hymavathi D/o.late Ramulu, aged 24 years.
All are R/o.H.No.3-51, Pocharam village, ibrahimpatan Mandal, Raga Reddy Dist ...Judgment Debtors

Whereas the above named Decree Holder has filed Execution Petition in respect of the suit land, for getting executing the register sale deed from the Hon'ble Court as per the Judgment &Decree passed in O.S.No.146/2020, on the file of this Hon'ble Court, against you You are hereby summoned to appear in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit on the 28-12-2023, at 10:30 A.M. Take notice in default of your appearance anb to counter the E.P. will be heard and determined in your absence

(BY ORDER OF THE COURT)
D.RAVINDER REDDY
ADVOCATE
Ibrahimpatan, R.R.District
Cell:9849193422

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE : RANGA REDDY DISTRICT : AT : L.B.NAGAR

I.A. NO. 855 OF 2022 IN O.S. NO. 1536 OF 2022

Between:-
Smt. Konda Sarojini and others ….Petitioners/Plaintiffs

AND

YenuguJaihind Reddy and others ...Respondents/Defendants

To
1. Smt. K. Laxmi W/o late K. Srinivas Reddy, (R-2)
Aged about 65 years, Occ: Household, R/o H.No. 3-57/3, Shankarpally Village and Mandal, Ranga Reddy District
2. Smt. YenuguTaramma W/o late Y.Narsimha Reddy (R-3)
Aged about 60 years, Occ: Housewife, R/o H.No. 1-2-173, Domalguda, Hyderabad

NOTICE

Whereas the above named Petitioners/Plaintiffs have filed the above IA NO. 855 of 2022 in OS No. 1536 of 2022 against you and others for Temporary Ad-interim injunction orders restraining you and others from alienating the suit schedule property pending disposal of the above suit and the same is posted to 23-11-2023 for your appearance. You are hereby directed to appear before the Hon'ble court either in person or through an Advocate duly instructed on **23-11-2023 at 10-30 A.M.,** failing which the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
P.MADHUSUDHAN REDDY
B.Com., L.L.B., (CS)
Advocate
Flat No. G-6, Om Chaitanya Samrudhi Apartments, beside New Horizon High School, Langer House, Hyderabad.
Cell No. 9849564092

IN THE COURT OF THE IX ADDL.DISTRICT AND SESSIONS JUDGE-CUM-IX ADDL.METRO-POLITAN SESSIONS JUDGE:: RANGAREDDY DISTRICT :: AT L.B.NAGAR.

I.A.NO. 618 OF 2022
in
O.S.NO. 1390 OF 2022

Between:
Smt.Amruthamma @ Pushpamma and others, …Petitioners/plaintiffs.

And

Oeerla Bai Venkatesham and others, ...Respondents/Defendants/ Proposed defendant No.6 to 10.

To
PeerlabaiShravani D/O Venkatesham, aged: 25 years, (R-10) Occ. Household R/O H.No.3-86/1, Maha Lingapur, Dhobipet village, Shankarpally Mandal, Rangareddy District.

WHEREAS the petitioner has filed the above I.A. to implead you and others as parties in the above case. The main suit is filed seeking the relief of partition and separate possession of the Hindu joint family undivided properties. The said I.A. is posted to 15-11-2023 for your appearance. You are hereby required to appear on that day at 10.30 a.m. either in person or through pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //
P.SUDERSHAN,
Advocate, Vikarabad.
Cell: 7032552111.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE: CUM VII A.M.M. COURT RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR

O.S.NO. 808 OF 2023

Between:
1.Kore Nagesh S/o.Kore Yadalah, A/bt32 years,Occ:Pvt.Employee
2.Kore Harshith S/o.Kore Nagesh Aged about 8 years, Occ: Student
3.KoreCharan Tej S/o.Kore Nagesh Aged about 7 years, Occ: Student No.2 & 3, being minors are Rep.by their father and natural guardian Kore Nagesh i.e., the plaintiff No.1 All are the R/o. 8-5-194/2, Mailra devpally, Laxmiguda, Pallecheru Keshogiri, K.V.Ranga Reddy, Telangana-500005 ....Plaintiffs

AND

1.The Tahsildar Abdullapurmet Mandal, Ranga Reddy District. & Others .....Defendants

To
All concerned &

PUBLIC NOTICE

Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the plaintiffs as the Legal Heirs of the deceased Korre Srilatha @ Korre Srilatha, who died on 08-01- 2018, the above suit is posted on 21.11.2023. If any person/persons having any objection /interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble court at 10.30 A.M. by person or through an advocate failing which the matter will be decided on merits.

SCHEDULE PROPERTY

All that thepart and parcel of the Plot No.223, in Survey No.400/A, 400/B, 415/A1, 415/B1, 416 admeasuring 133.33 Sq. Yardsor equivalent to 111.46 Sq. meterssituated at Tharamathipet Village, Abdullapurmet Revenue Mandal, (formally Hayathnagar Revenue Mandal); Ranga Reddy District, is bounded by:**North:** Plot No.222, **South:** Plot No.224, **East**: Plot No.237, **West:** 25 ft. Wide Road

// BY THE ORDER OF THE COURT//
B.RAGAHVENDRA
S.VIVEKANANDA
L.RAJVARDHAN REDDY
ADVOCATES
#H.NO.20-50, Unity Complex Near Shamshabad Bus Stand Shamshabad Municipality R.R.District
Cell: 9948886002

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY

O.S. 547 OF 2021

BETWEEN:
Smt.Boddu Kistamma ....Plaintiffs

AND

Smt.Anuradha and others ....Defendants

To,

NOTICE

Manjula W/o Srinivas, Aged about: 40 years, Occ: House Hold .R/o, H.No.2-27 Rompally (V), Bantwaram (M), Vikrabad Dist. ...Defendant No.3

Sreya Reddy D/o Late. Yel Reddy, Aged about: 20 years, Occ: Student .R/o, H.No.3-11 Amradikalan (V), Mominpet (M), Vikrabad Dist. ...Defendant No.5

Take Notice that the plaintiff filed the suit for partition and separate possession Vide O.S.No.547/2021 on the file of Hon'ble II ADDL. Junior Civil Judge at Sangareddy against you and others and the above said suit is posted for your appearance on 08-11-2023, if you are fail to attend before the Hon'ble Court may take decision against you.

//BY ORDER OF THE COURT //
K. ANJANEYULU
B.A.LL.S.
ADVOCATE
H.No: 2-87, Vill: Lakdaram Mdl: Patancheru, Dist. Sangareddy
Cell: 8096278907, 7981770411

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCAHL MALKAGIRI DISTRICT AT : MEDCHAL

O.S.No. 631 OF 2023

BETWEEN:
1.Nagula.Viplava Kumar, S/o. N.Satyanarayana. Aged about 52 years, Occ:Pvt Employee
2.Nagula.Tushar, S/o.N.Viplava Kumar Aged about 20 years, Occ: Student
3.Nagula.Vrinda, D/o.N.Viplava kumar Aged about:19 years, Occ:Student
All are residing at R/o.H.No.5-11-9/1, Venkateshwara Nagar, Near Uma Rani Hospital, Meerpet Moula-Ali, Kapra, Hyderabad .....Plaintiffs

AND

1.The Tahsildhar, Medchal Mandal. Medchal District.
2.All Concerned ....Defendants

Please take Notice that the Plaintiff No 1 to 3 herein filed the above suit for Declaration of Legal Heirs of Late: N. Deepika W/o, N. Viplava Kumar, and The Tahasildhar Medchal Mandal, Medchal Malkagiri District and All Concerned against you and same is coming up for your appearance and stand Posted to 29-11-2023 before the above said Hon'ble Court

You are hereby therefore requested to appear before the above said Hon'ble Court on 29-11-2023 at 10:30 AM, either in Person or through your Advocate, failing which, the matter will be head and determined in accordance with the law,

SHEDULE OF THE PROPERTY

All that part and parcel of the Plot Bearing No. 3,4 13, admeasuring No. 166, 171, & 178 Sq yards and total Area comes to 515 Sq yards or 430,54 Square Meters, in Survey No. 417, situated an Srirangavaram Village, Medchal Mandal, Ranga Reddy, A.P. which comes under the Gramapanchayath, Sri Ranabahavaram, Sub-District: Medchal, regd-Dist, Ranga Reddy and bounded by:-**NORTH :** Plot No. 2. **SOUTH :** Neigh Land, **EAST :** 25 Wide Road, **WEST :** A.F.A. Boundary.

//BY ORDER OF THE COURT//
M/S.K.SRINIVAS REDDY
ADVOCATE
Plot.25, D No 11-14-304 Siri Nagar Colony. LB.Nagar, Hyd-74.
Cell No. 9848416541

IN THE COURT OF THE HON'BLE 4th ADDL.DIST. JUDGE AT SANGAREDDY

M.V.OP.No. 140 of 2021

Between:
Induri Supreeth claimants

AND

Ketharam and others and others Respondents

NOTICE

To
Ketharam |Harichand S/o Harichandram age Major occ.Driver R/o Near New Ramdev Mandir, Godaronkidani Setrau, Barmer Rajastan -344502
Sir,

Please take notice that the above named claimant has filed petition for claiming compensation under M.V.Act. against the respondents and same is posted on 17-11-2023 for your appearance and counter if any.

Therefore I hereby call upon you to appear before the Hon'ble court for the aforesaid date at 10-30 A.M. duly instructed by you, failing which matter will be heard and determined set exparte in your absence.

// By order of the Court //
(C.Vittal Reddy)
Advocate,
Dist.court Sangareddy.
Cell.No.9440362798

Dated: 1-11-2023
Place: Sangareddy.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE: YADADRI-BHONGIR DISTRICT: AT : BHONGIR

G.W.O.P.No. 11 OF 2023

Between:
1. Kandakatla Suryansh Reddy, S/o. Kandakatla Rajkiran Reddy,Age 10 years, Occ: Student, (minor) Represented by his father Kandakatla Rajkiran Reddy. 2. Kandakatla Rajkiran Reddy, S/o. Late Sanjeeva Reddy,Aged about 38 years, Occ: Business,Both are R/o.Villa No.47, EIPL Riveredge, Sy.No. 419,Manchirevula, Narsingi, Ranga Reddy District. ...Petitioners

And

All Concerned ...Respondent

NOTICE

To.
All Concerned,
WHEREAS the above-named petitioners filed the above GWOP against you for permit the petitioner No.2/guardian of the petitioner No.1 (minor) to sell the below mentioned petition schedule properties.

Schedule "A" Property

All that part of parcel of open plot bearing No.12, admeasuring 277 square yards or equivalent to 231.57 Sq. Meters, in Sy.No.473/Part, situated at Rangapur Village, Bibinagar Mandal, Yadadri-Bhongir Revenue District, Regn.Sub-Dist Bibinagar, Reg.Dist Nalgonda, G.P.Raghava pur, M.P.P. Bibinagar, Z.P.P. Yadadri Bongir, within the following boundaries:North: Plot No. 11,South: Venkiryala to Raghavapur Road, East: Plot No.13,West: 25' Wide Road

Schedule "B" Property

All that part of parcel of open plot bearing No.13, admeasuring 277 square yards or equivalent to 231.57 Sq. Meters, in Sy.No. 473/Part, situated at Rangapur Village, Bibinagar Mandal, Yadadri-Bhongir Revenue District, Regn.Sub-Dist Bibinagar, Reg.Dist Nalgonda, G.P.Raghava pur, M.P.P. Bibinagar, Z.P.P. Yadadri Bongir, within the following boundaries:North: Plot Nos. 11 and 15,South: Venkiryala to Raghava pur Road,East: Plot No.14, West: Plot No.12

Schedule "C" Property

All that part of parcel of open plot bearing No.14, admeasuring 277 square yards or equivalent to 231.57 Sq. Meters, in Sy.No.473/Part, situated at Rangapur Village, Bibinagar Mandal, Yadadri-Bhongir Revenue District, Regn.Sub-Dist Bibinagar, Reg.Dist Nalgonda, G.P.Raghava pur, M.P.P. Bibinagar, Z.P.P. Yadadri Bongir, within the following boundaries:North: Plot No. 15,South: Venkiryala to Raghavapur Road,East: Existing 30' wide Road, West: Plot No.13

PLEASE take notice that the GWOP stands posted to 21.08.2023 for your appearance. If having any objections from anybody, you are required to appear before the Hon'ble Court on 21.08.2023 at 10-30 AM in person or through an Advocate; failing which, the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE COURT //
Sd/-
CH. VENKAT REDDY
D. JAGAN MOHAN REDDY
Advocates
Office at:#4-50/1, Flat No. 302, SRM Apartments,Buddanagar, Road No.7-C,Peerzadiguda, Medipally,Medchal-Malkajigiri District-500092. Cell No.9396693690

చేవెళ్ల గడ్డపై కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి





- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీమ్ భరత్

నవతెలంగాణ-శంకరపల్లి

చేవెళ్ల గడ్డపై కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామేనా బీమ్ భరత్ పిలుపునిచ్చారు. శంకర్ పల్లిలో గురువారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో వివరిస్తూ, అధికారంలోనికి రాగానే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో బీఆర్ఎస్ పార్టీ నాయకుల గుండెల్లో భయం పుట్టుకుందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టడం బీఆర్ఎస్ పార్టీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం తనకు ఒకసారి కల్పించాలని వేడుకున్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో అభివృద్ధి అనేది ఎక్కడ కనిపించడం లేదన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కూడా రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయన్నారు. చేవెళ్ల నియోజకవర్గం లో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, పిసిసి కార్యదర్శులు సురేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపల్లి పెంటారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వై. ప్రకాష్ గుప్తా యాదయ్య గౌడ్, శంకర్పల్లి మున్సిపల్ కౌన్సిలర్ జొన్నాడ రాములు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, నాయకులు మోహన్ రెడ్డి, బలవంత రెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, తౌఫిక్, చందిప్ప సర్పంచ్ సప్న మోహన్, బచ్చ గొల్ల శ్రీశైలం, రామచందర్, ప్రశాంత్, చిన్న, రంపాల్, ప్రసాద్ రెడ్డి, మహమూద్ హుస్సేన్, ఎజాస్, గుండ్ర లచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి




- నార్సింగిలో కార్యకర్తల సమావేశం
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

మీలో.. నన్ను ఒక్కడిగా చూసుకుంటూ తిరిగి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీలో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా అధ్యక్షతన కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు ఈ కొన్ని రోజులు కష్టపడి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి, సకారం సంఘం ఛైర్మెన్ తొలుకట్ట కృష్ణ, వైస్ ఛైర్మెన్లు వెంకటేష్‌యాదవ్, మేకల ప్రవీణ్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు శివారెడ్డి, ప్రతి శ్రీకాంత్‌రావ్, పత్తి ప్రవీణ్‌కుమార్, అరుణ, విజేతప్రశాంత్, సునితాగణేష్‌కుమార్, ప్రియాదర్శి, నాయకులు నాగేష్‌యాదవ్, యాదగిరి, విష్ణువర్ధన్, పర్వేద రాజు, బక్కని సాయికుమార్, రాజశేఖర్, డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థిగా తోకల శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-గండిపేట్



ఎట్టకేలకు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా తోకల శ్రీనివాస్‌రెడ్డిని ఖరారు చేశారు. గురువారం ఆ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేయడంతో తోకలకు టికెట్ రావడంతో గండిపేట్ మండలంలోని బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. నార్సింగి మున్సిపాలిటీలోని మంచిరేవుల గ్రామంలో నాయకులు టపాసులు పేల్చారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ తరుపున తోకల శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించుకుంటామని నాయకులు అన్నారు.

పేదల ప్రభుత్వం రావాలి



- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- కప్పాడులో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ రంగారెడ్డి ప్రతినిధి

తెలంగాణలో దొరల పాలనపోయి పేదల ప్రభుత్వం రావాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా కప్పాడులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తామన్నారు. అర్హులైన పేద కుటుంబాలను ఆదుకుంటామని చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.2500 అందజేస్తామన్నారు. ప్రతి పేద కుటుంబానికి రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తామన్నారు. రైతుబంధు పథకం ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.15వేలు అందజేస్తామని అన్నారు. రైతు కూలీలకు రూ.12,000 అందజేయనున్నట్టు వివరించారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5లక్షలు అందజేస్తామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్లులోపు ఉచిత విద్యుత్, చేయుత ద్వారా నెలవారీ పింఛన్ రూ.4000 అందజేయనున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందజేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు భూపతిగళ్ల మహిపాల్, చిలుక మధుసూన్‌రెడ్డి, నాయకులు రవిందర్ రెడ్డి తదితరులన్నారు.

బూత్ కమిటీ అధ్యక్షుడిగా జహంగీర్ బాబా ఎన్నిక

నవతెలంగాణ-ఆమనగల్



బూత్ కమిటీ అధ్యక్షుడిగా కడ్తాల్ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా ఎన్నికయ్యారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కడ్తాల్ పట్టణ కాంగ్రెస్ బూత్ స్థాయి కమిటీని ఎన్నుకున్నారు. అందులో కమిటీ అధ్యక్షుడిగా జహంగీర్ బాబా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్టు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మహేష్, మల్లయ్య, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, జంగయ్య రమేష్, సాయిలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ఆర్ ఫామ్ హౌస్‌లో ఐటీ దాడులు

నవతెలంగాణ-శంకరపల్లి

శంకర్పల్లి మండలంలోని మాసాని గూడ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి(కెఎల్ఆర్) పామ్ హౌస్‌లో ఆదాయ పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సొంత గ్రామమైన శంకర్ పల్లి మండలంలోని మాసాని గూడ గ్రామంలో గల ఆయన పామ్ హౌస్‌లో ఆదాయ పన్ను శాఖ అధికారులు తనిఖీలు చేశారు. పామ్ హౌస్‌లో అధికారులు ప్రతిచోట తనిఖీలు చేశారు. అక్కడ ఎలాంటి ఆధారాలు, నగదు దొరకనట్టుగా సమాచారం.



అభివృద్ధికి పట్టం కట్టండి

బీఆర్ఎస్ యువ నాయకులు మురళి యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్



బీఆర్ఎస్‌ను ఆదరించాలని, బీఆర్ఎస్ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ యువ నాయకులు మురళి యాదవ్ అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిదిలోని ఆగిర్యాల, శ్రీరంగపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ద్వారానే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పదేండ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. పదేండ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపు ఉన్నారని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మండలాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సయ్యద్ సాదిక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష రూపాయాలు స్వాధీనం

మంచాల సీఐ కాశీ విశ్వనాథ్

నవతెలంగాణ-మంచాల



మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో ఉదయం 11 గంటల 40 నిమిషాల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా చండూరుకు సంబంధించిన వ్యక్తి ముమ్మడి శ్రీనివాస్ తండ్రి ఆచారి 52 సంవత్సరాలు దగ్గర లక్ష రూపాయాలు కనిపించాయి. డబ్బుకు ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో లక్షను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ విశ్వనాథ్ తెలిపారు.

కసిరెడ్డి నారాయణరెడ్డి విజయానికి కృషి చేయాలి

కసిరెడ్డి మాధవి రెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి




మండల పరిధిలోని కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం కోసం ఆయన సతీమణి మాధవి వారి అక్క రామేశ్వరమ్మ, కుటుంబ సభ్యులు ఇంటింటికి ప్రచారం చేశారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి స్వగ్రామం ఖానాపూర్‌లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి ఇంటింటా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పోరుకు సై..

ఇబ్రహీంపట్నం బరిలో సీపీఐ(ఎం)

- ప్రజాపోరాటాలతో పునాది వేసిన ప్రాంతం
- ప్రజా, కార్మిక పోరాటాలకు పదును
- మూడు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించిన సీపీఐ(ఎం)



నవతెలంగాణ రంగారెడ్డి ప్రతినిధి

తెలంగాణలో జరగుతున్న ఎత్తులు, పొత్తులు తేలిపోయాయి. కాంగ్రెస్‌తో సీపీఐ(ఎం) తెగతెంపులు చేసుకుంది. సీట్ల సర్దుబాటులో కాంగ్రెస్ తన నిర్ణయాన్ని మార్చుకుంది. వామపక్షాలను మోసం చేసింది. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) ఒంటరి పోరుకు సిద్ధమైంది. సీపీఐ తన నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. దాంతో 2023 ఎన్నికల యుద్ధరంగంలోకి సీపీఐ(ఎం) ఒంటరి పోరు చేస్తామని ప్రకటించింది. అంతే కాకుండా మొదటి విడత పోటీ చేసే 17 స్థానాలను ప్రకటించింది. వాటిలో ఇబ్రహీంపట్నం ఒకటి. ఆయా స్థానాలకు రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించనున్నట్టు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. దాంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కార్మిక, కర్షక వర్గ ప్రతినిధిగా ప్రజల ముందుకు రానుంది. ఈ ప్రాంతం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం పునితమైన గడ్డ. ప్రజా పోరాటాల దిక్సూచీ. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాల్సిందే. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టుల ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకుపోనుంది. 1989, 1995 ఎన్నికల్లో రెండు పర్యాయాలు కొండిగారి రాములు ప్రాతినిధ్యం వహించారు. 2004లో మస్కు నరసింహ విజయం సాధించారు.

ఎర్రజెండా నాయకత్వంలోనే పోరాటాలు..

ఇండ్ల స్థలాలు, ఉపాధిహామీ అమలు, భూపోరాటాలు, రెవెన్యూ సమస్యలు, విద్యార్థి ఉద్యమాలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజాపోరాటాలు ఎర్రజెండా నాయకత్వంలోనే సాగాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతాంగ వ్యతిరేక మూడు చట్టాలను రద్దును నిరసిస్తూ బలమైన పోరాటాలు నిర్వహించింది. తమ సమస్యలు పరిష్కారం కావాలంటే సీపీఐ(ఎం) వంటి పార్టీ మరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించడం అవసరమని ప్రజలు భావిస్తున్నారు. 2004లో విజయం సాధించిన తరువాత మొదటి సారిగా ఇబ్రహీంపట్నంలోని అన్ని గ్రామాలకు కృష్ణా జలాలు తాగునీరుగా సరఫరా చేయాలని ఇబ్రహీంపట్నం నుండి చలో అసెంబ్లీ పేరుతో సుమారు 10వేల మందితో పాదయాత్ర నిర్వహించి విజయం సాధించారు. సీపీఐ(ఎం) కృషి ఫలితమే కందుకూర్, మంచాల, మహేశ్వరం మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల సాధన. 2009కి ముందు వరకు ఎస్సీగా ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి కందుకూర్, మహేశ్వరం మండలాలు విడిపోయి హయత్‌నగర్ మండలం కలిసింది. అప్పుడు అయిదు మండలాల్లో ఓటర్ల సంఖ్య 1,89,964ఉండగా, ప్రస్తుతం నాలుగు మండలాలే ఈ నియోజకవర్గంలో ఉన్నాయి. ప్రస్తుతం 3లక్షల10వేల ఓట్లు కలిగి ఉంది.

ఇబ్రహీంపట్నంలో పోరు తీరుతెన్నులు..

1957 నుండి 1987వరకు వరుసగా మూడు పర్యాయాలు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికయ్యారు. తరువాత మూడు పర్యాయాలు మార్క్సిస్టులు ఆధిక్యత సాధించారు. నియోజకవర్గ అభివృద్ధిలో సీపీఐ(ఎం) పాత్ర కీలకం. అందులో రెండు సార్లు సీపీఐ(ఎం) నుండి కొండిగారి రాములు విజయం సాధించగా, మూడువ సారి మస్కు నర్సింహ విజయ దుందుభి మోగించారు. 1957 నుండి 1987 వరకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎన్ఎన్ నర్సయ్య ఎమ్మెల్యేగా సారధ్యం వహించారు. ఇప్పటి వరకు జనరల్‌గా ఉన్న ఈ స్థానాన్ని 1952 నుండి ఎస్సీ రిజర్వుగా కేటాయించారు. ఈ ఎన్నికల్లో పీడీఎఫ్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికయ్యారు. తరువాత కమ్యూనిస్టులు రెండు పర్యాయాలు ఏకదాటిగా విజయం సాధించారు. 1952 నుండి 1983 వరకు కాంగ్రెస్ తిరుగులేని విధంగా ఆధిక్యత చెలాయించినప్పటికీ 1985లో పట్టు కోల్పోయింది. 1985ఎన్నికల్లో టీడీపీ, 1989ఎన్నికల్లో సీపీఐ(ఎం) పార్టీల అభ్యర్థులు విజయం సాధించారు. 1983 విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి ఏజీ కృష్ణ 1989 ఎన్నికల్లో ఓటమి చవి చూశారు. ఇబ్రహీంపట్నం స్థానాన్ని 1978 నుండి 1989 వరకు ఎస్సీలకు రిజర్వు చేశారు. 6.4.1981న జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎజి కృష్ణ ఎన్నికయ్యారు. తరువాత జరిగిన సాధారణ ఎన్నికల్లో 1989 వరకు మార్క్సిస్టులు విజయం సాధించారు. 1999 ఎన్నికల్లో టీడీపీ పుష్పలీల, కాంగ్రెస్ అభ్యర్థి ఏజీ కృష్ణపై విజయం సాదించారు. 2004 ఎన్నికల్లో మరోసారి సీపీఐ(ఎం) మస్కు నర్సింహ, టీడీపీ అభ్యర్థి నర్రా రవికుమార్‌పై విజయబావుట ఎగరేశారు. ఇప్పటి వరకు ఎస్సీగా ఉండగా, నియోజకవర్గాల పునర్విభజనతో 2009లో జనరల్‌గా మారింది. 2009, 2014ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కిషన్‌రెడ్డి విజయం సాధించారు. ఇక 2018లో టీఆర్ఎస్ అభ్యర్థిగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విజయం సాధించారు.



ఎన్నికలకు పటిష్ఠమైన భద్రత

- రాచకొండ పోలీస్‌కమిషనర్ డీఎస్ చౌహాన్
- ఎన్నికల నిబంధనలపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన
- రూ.40కోట్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు వెల్లడి

నవతెలంగాణ రంగారెడ్డిప్రతినిధి/యాచారం/మాడ్గుల

త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పటిష్ఠమైన భద్రతను ఏర్పాటు చేసినట్టు రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహన్ అన్నారు. ఇబ్రహీంపట్నం, మాల్ చెక్ పోస్టులను, యాచారం, మాడ్గుల పోలీస్ స్టేషన్లలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి 24 చెక్ పోస్టులను ఏర్పాటు చేసామని వివరించారు. అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.40కోట్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్టు తెలిపారు. ఎన్నికల విధులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్తాయి సిబ్బందికి నిర్దిష్టమైన సూచనలు, అవగాహన కల్పించడానికి సిబ్బందితో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. రాచకొండలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికలు పకడ్బంధీగా జరగాలని భద్రతా ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. పాత నేరస్తులను బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. మాడ్గుల పోలీస్ స్టేషన్ పరిధిలోని 90 మందికిపైగా గత ఎన్నికల్లో పలు రకాల నేరాలకు పాల్పడిన వారిని ముందుగా బైండోవర్ చేసినట్టు చెప్పారు. మాడ్గుల పరిధిలో ఈ సంవత్సరం జరిగిన ఐదు దొంగతనాల్లో నాలుగు కేసులను ఇప్పటికే పరిశ్కరించినట్లు చెప్పారు. కమిషనర్ వెంట మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం ఏసీపీ కెఎస్ రావు తదితరులున్నారు.



ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా



- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

ఒక్కసారి అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నియోజకవర్గంలోని వేపూర్, బెక్కెర తదితర గ్రామాలలో స్థానిక నాయకులతో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా విద్యా వైద్యం ఉపాధి అవకాశాలతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహ అవసరాలకు రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ, రైతు బంధు, రైతు బీమా, వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇందిరమ్మ పింఛన్లు, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి గెలుపు కోసం సతి ప్రచారం



కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి మాధవి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మహిళలకు సాంప్రదాయ పద్ధతిలో బొట్టు పెట్టి తన భర్తను ఆశీర్వదించాలని వేడుకున్నారు. ప్రచారంలో కసిరెడ్డి కుటుంబ సభ్యులు రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



హ్యాట్రిక్ విజయానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక ప్రణాళికలు

- సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తున్న నాయకులు
- బీఆర్ఎస్ షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్ నగర్

2023 సార్వత్రిక ఎన్నికల రణరంగం షాద్‌నగర్ నియోజకవర్గంలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత సెట్టింగ్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మూడోసారి టికెట్ దక్కించుకుని హ్యాట్రిక్ విజయం కోసం తపన పడుతున్నారు. హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా వ్యూహాత్మక రాజకీయ ఆలోచనల చతురతను ప్రదర్శిస్తూ వ్యూహాత్మక ప్రణాళికలకు పదును పెట్టారు. కాంగ్రెస్, బీజేపీల నుంచి కీలక నేతలను తమ వైపు తిప్పుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఫలితాలను



సాధిస్తూ బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా మారుస్తున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను పల్లెల్లో వివరిస్తూ మనకొద్దు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ద్వితీయ స్థాయి నాయకులు విమర్శిస్తున్నారు. ప్రతి గ్రామానికి వెళ్ళినప్పుడు సంక్షేమ పథకాలు, అభివృద్ధి



కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకి మరింత దగ్గరయ్యేందుకు తమ ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి కార్యకర్త ప్రజాప్రతినిధుల ప్రచార అస్త్రం అంజయ్య యాదవ్ హ్యాట్రిక్ విజయమే దీనికి అనుగుణంగా ప్రచార పర్వాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. వీటికి తోడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధి అని తెలిపారు.

'11న మాదిగల విశ్వరూప సభను జయప్రదం చేయాలి'



నవతెలంగాణ-కొడంగల్ :
ఈ నెల 11న హైదరాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమ శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సుభాష్, ఉపాధ్యక్షుడు మల్కప్ప పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో మహాసభ కరపత్రాలను ఎమ్మార్పీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశ పెట్టాలనే డిమాండ్‌తో మహాసభను తల పెట్టినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో తలపెట్టిన మహాసభకు నియోజక వర్గంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మాదిగ, ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంజి, తిరుపతి, అశోక్, మధు, మహేశ్, దశరథ్, వెంకటేశ్, మనోహర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు మైనారిటీ నాయకుడు ఎస్‌ఎం. గౌసన్ రాజీనామా



నవతెలంగాణ-కొడంగల్ :
బీఆర్ఎస్ పార్టీకి కొడంగల్ మాజీ ఉప సర్పంచ్, మైనారిటీ నాయకుడు ఎస్ఎం. గౌసన్ రాజీనామా చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం తోనే రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలి పారు. దౌల్తాబాద్ మండలం కుదురుమళ్ల గ్రామంలో మస్జిద్ నిర్మాణం, బాలంపేట్‌లో స్మశాన వాటిక, కొడంగల్ మండలం చిట్లపల్లిలో స్మశాన వాటిక, రుద్రారంలో షాదీఖానా, ఉడిమేశ్వరంలో మస్జిద్ కోసం స్థలం, కోడంగల్‌లో ఆషిరానా కోసం నిధులు, షేక్ సాహెబ్ పహాడి దర్గా రోడ్డు నిర్మాణం, కొడంగల్ షాదీఖానా నిర్మాణం తదితర హామీలను ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. అదే విధంగా కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో సీసీ రోడ్లు వేయాలని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తన రాజీనామా పత్రాన్ని ఎమ్మెల్యేకు పంపించినట్లు తెలిపారు.

'బీఆర్ఎస్ అభ్యర్థి సబిత గెలుపును ఎవరు ఆపలేరు'



నవ తెలంగాణ-కందుకూరు
బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మ భారీ మెజార్టీతో గెలుస్తుందని ఆమె గెలుపును ఎవరు ఆపలేరని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి అన్నారు. సబితమ్మ గెలవాలని గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించారు. జబ్బర్ గూడలో, బేగరి కంచె గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితమ్మ గెలుస్తుందని మూడో సారి ముచ్చటగా మంత్రి అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. మాదాపూర్ , నేదునూరులో ఆ గ్రామ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, సోలిపేట అమరేం దర్ రెడ్డి, సాదా పాండురంగారెడ్డి, కళ్యాణ్ కార్ చందర్ , ఉన్ని వెంకటయ్య అధ్యక్షులు పరికిటి మనోహర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నే జయేందర్, లక్ష్మీనరసింహా రెడ్డి, లచ్చా నాయక్ ఆధ్వర్యంలో చిప్పలపల్లి ,పులిమామిడి, దన్నారం, దెబ్బడగూడ గ్రామంలో మాజీ ఎంపీపీ శోభా ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేఘనాథ్ రెడ్డి, తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్ రెడ్డి, విఘ్నేశ్వర్ రెడ్డి హనుమంతు రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

- రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయాంలోనే గిరిజన తండాల అభివృద్ధి
- ప్రచారంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



నవ తెలంగాణ-పెద్దేముల్
తాండూర్ నియోజకవర్గం ప్రజలకు అండగా ఉంటానని తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తెలిపారు. గురువారం పెద్దేముల్ మండల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా బాయి మీది తండా, ఊరెంటి తాండ, అడ్కిచర్ల, రాంసింగ్ తాండ, పాషాపూర్, మండల పార్టీ అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ... రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని ఉద్దేశంతో రైతులకు అనేక సంక్షే మ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కి దక్కింద న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయంలోని గిరిజన తండాలు అభివృద్ధి చెందని తెలిపారు. కెసిఆర్ ని మరొకసారి ముఖ్యమంత్రి చేసేందుకు కారు గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి శాఖ చైర్మన్ నారాయణరెడ్డి, రాష్ట్ర ఎంపీటీసీల పురం ఉపాధ్యక్షులు వెంకటేష్ చారి, పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్వావరి విష్ణువర్ధన్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు, సర్పంచుల సంఘం అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, ఎంపీటీసీల పోరం సంఘం మండల అధ్యక్షులు వన్ సింగ్, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు రమేష్ యాదవ్, నరేష్ రెడ్డి, శు బ్లీ, గోపాల్ రెడ్డి, జ్ఞానేశ్వర్, జైరాం నాయక్, మాధవ రెడ్డి, డివై.ప్రసాద్, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ జవాన్ కుటుంబానికి రూ.30లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

- వికారాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ విద్యాధర్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్
కేంద్ర బలగాలలో పని చేసి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోని పెన్షన్ తీసు కుంటు ప్రమాదంలో మృతి చెందిన వారికి గోల్డ్ కార్డు ద్వారా కుటుంబ సభ్యులకు రూ.30 లక్షల బీమా అందించడం జరుగుతుందని వికారాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ విద్యాధర్ అన్నారు. ఆగస్టు 7న వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలో నారెగూడ గ్రామానికి చెందిన సీఆర్ పీఎఫ్ పెన్షన్ దారుడు బి.కృష్ణయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మృతుడు కృష్ణయ్య భార్య చంద్రకళ, పిలలకు రూ.30 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ... కేంద్ర బలగాలలో పని చేసి పెన్షన్ పొందుతున్న వారు ఆక్సిడెంట్‌లో మరణించిన వారికి బీమా అందించడం జరుగుతుందన్నారు. ఈ బీమా కుటుంబానికి ఎంతో ఉపయోగ పడుతుందని, పిల్లల భవిష్యత్‌కు డబ్బులను ఉపయోగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లింగమయ్యా ముదిరాజ్, ఉపాధ్యక్షుడు బి.కృష్ణయ్య ఉన్నారు.

పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- కౌన్సిలర్ సింధుజ నరేందర్ గౌడ్





నవ తెలంగాణ-తాండూరు
అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని 36వ వార్డు కౌన్సిలర్ సింధుజ నరేందర్ గౌడ్ కోరారు. గురువారం 36వ వార్డులో ఇంటింటా బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని వర్గాల మద్దతుతో తాండూరులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ఓటు వేసి మరోసారి పట్టం కట్టాలని కౌన్సిలర్ సింధుజ నరేందర్ గౌడ్ కోరారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరికీ న్యాయం జరగాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ

- మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్







నవతెలంగాణ-కోట్‌పల్లి
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని మాజీమంత్రి , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. కోట్‌పల్లి మండల పరిధిలోని నాసన్‌పల్లి, నాసన్ పల్లి తండా కరీంపూర్, జిన్నారం, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని రోడ్లు అధ్వానంగా మారాయని కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తే ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీతో పాటు మహిళలకు రూ.2500 నగదు, రూ.500 కే వంట గ్యాస్, ఎస్సీ,ఎస్టీలకు రూ.6 లక్షలు ఆర్థికంగా వెనుకబడిన వారికి రూ.5 లక్షలు కాంగ్రెస్ పార్టీ చెల్లిస్తుందన్నారు. రెండుసార్లు ఓడిపోయిన నన్ను ఈ సారీ అవకాశం ఇస్తే వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటు లో ఉండి అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నానని తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉపసర్పంచ్

ప్రచార అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంపూర్ ఉపసర్పంచ్ ఉస్మాన్‌తో పాటువర్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అయుబ్ అన్సారి, టిపిసిసి మైనారిటీ జనరల్ సెక్రెటరీ వాయిద్ మీయ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, ఎంపిటిసి నర్సింహారెడ్డి, ఎన్ఎస్‌యుఐ నర్సింహారెడ్డి, నాయకులు అనంతరాం గౌడ్, రాములు నాయక్ ,రమేష్ నాయక్ ,రాచిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, నర్సింలు, రాంచందర్ రెడ్డి, ఇర్ఫాన్, వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు వద్దు.. రోడ్డు పక్కనే ముద్దు..

- చెత్తతో నరకయాతన, కుక్కల స్వైరా విహారం..
- రోడ్డు పక్కన దుర్వాసన, పొగతో ప్రమాదాలకు అవకాశం..
- డంపింగ్ యార్డు నిరూపయోగం..
- ఎంపీడీఓ గ్రామ సందర్శన కరువు...
- పట్టించుకోని పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి..







నవ తెలంగాణ-మొయినాబాద్

డంపింగ్ యార్డు వద్దు రోడ్డు పక్కనే ముద్దు అంటున్నారు. మేడిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు వెచ్చించి ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డు కేటాయించి తడి చెత్త, పొడిచెత్త వేరు చేసి వ్యర్థాలను డంపింగ్ యార్డులో వేయాలని సూచిస్తే అవేవి పాటించమనట్టు మండలంలోని మేడిపల్లి గ్రామ పంచాయతీ మాత్రం గ్రామంలోని పూర్తి చెత్త అంతా డంపింగ్ యార్డులో పోయకుండా రోడ్డు ప్రక్కనే చెత్తను డంప్ చేసి చేతులు దులుపుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలా చేయడంతో చెత్త కంపుకొట్టడంతో పాటు, గ్రామంలోని కుక్కల సామూహం పూరిగా అక్కడే స్వైరవిహారం చేస్తూ రోడ్డుపై వెళ్లే వాహనదారులకు అడ్డుగా వస్తూ, దాడి చేయడానికి యత్నిస్తున్నాయని గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. రోడ్డు పక్కన చెత్త వేసి నిప్పంటించడంతో రోజంతా పొగ.. పొగతో రోడ్డుపై ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదని దానికి తోడు రోడ్డు పూర్తిగా గుంతలమయంగా ఉండటం ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. విషయాన్ని పంచాయతీ పాలకవర్గం, కార్యదర్శి పలుమార్లు విన్నవించినా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. మండల అభివృద్ధి అధికారి గ్రామాన్ని సందర్శించడం లేదని దాంతో తమని ప్రశ్నించే వారే లేరని కార్యదర్శి, పంచాయతీ పాలకవర్గం గ్రామాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు గోడు వెలిబుచ్చారు. ఇప్పటికైనా అధికారులు, పంచాయతీ పాలకవర్గం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కాంగ్రెస్‌ను నమ్మొద్దు.. ఆగం కావొద్దు..

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్



నవతెలంగాణ-కేశంపేట:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు బాంధవుడని, అందుకే (రైతుల) వ్యవసాయ అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని షాద్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై.అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ, దత్తాయపల్లి, ఇప్పలపల్లి, దేవుని గుడి తండా, పోమల్ పల్లి,కొండారెడ్డిపల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇతర పార్టీ నాయకులు ఆచరణకు సాధ్యం కానీ వాగ్దానాలతో వస్తున్నారని ఆలోచించి ఓటు వేయాలని లేకపోతే ఆగమైపోతామని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడితే నక్సలైట్ల రాజ్యం అవుతుందని, రాష్ట్రం అంధకారంలో మగ్గాల్సిందేనని నాటి కాంగ్రెస్ పెద్దలు ఉపన్యాసాలు ఇచ్చారని నేడు విమర్శకులకు చెంపపెట్టుల తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిలో నిలిచిందన్నారు. ఆంధ్ర పాలకులు ప్రాజెక్టులు నిర్మించడంలో విఫలమయ్యారని రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత వాటిని నిర్మించుకుంటున్నామని రాబోవు రోజులలో మన ప్రాంతానికి ఉదండాపూర్ ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తాయన్నారు. నియోజవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,తోట ఆంజనేయులు, లలితా శంకర్, మండల పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, జగదీశ్వర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, నారాయణరెడ్డి ,రాంబల్ నాయక్,శంకర్ నాయక్,బుజ్జి రామ చందర్ ,ప్రవీణ్ రెడ్డి, కృష్ణయ్య, వెంకటరెడ్డి, నవీన్ కుమార్,మల్లేష్ యాదవ్,జమాల్ ఖాన్, లక్ష్మీనారాయణ, పల్లాటి కృష్ణయ్య,పల్లె నర్సింగ్ రావు, యారం చంద్ర శేఖర్ రెడ్డి, వేణు గోపాలా చారి, కుమార్ గౌడ్, జగన్ రెడ్డి, రజినీకాంత్, సురేష్ గౌడ్ ,నరేష్ యాదవ్, గణేష్ గౌడ్,సురేష్ గౌడ్,తిరుమల్ రెడ్డి,శ్రీనివాస్,పిప్పల్ల శేఖర్,తోట వెంకటేష్ ముదిరాజ్, ప్రేమ్ కుమార్ గౌడ్, రామకృష్ణ, అశోక్, సాజిద్, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పేదలకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా సదుపాయాన్ని కల్పిస్తాం'



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రతి పేదింటికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా సదుపాయాన్ని కల్పిస్తామని రంగారెడ్డి జిల్లా కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో వార్డులో ఇంటింటికి తిరిగి పార్టీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్ మాట్లాడుతూ అన్నపూర్ణ పథకం కింద తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాటిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాయమాటలతో మభ్యపెడుతూ గెలవాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్ గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడుశ్రీకాంత్ యాదవ్, వార్డు సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్,శ్రీరామ్, నాయకులు గోవర్ధన్ గౌడ్, వెంకటయ్య, పరంధాములు, కేశవులు , పెంటయ్య, రాజు గుప్తా, సాయి, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

'బిసిల ఐక్యతను ఎవరు దెబ్బతీయలేరు'



నవతెలంగాణ-తాండూరు

ఏనాడూ బిసి ఉద్యమంలో బిసిల సమస్యలపై మాట్లాడని రాజకీయ పార్టీల నేతలకు ఉలిక్కిపాటు ఎందుకని బీసీ సంఘం నాయకులు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. పూటకో పార్టీ మారి గంటకో వర్గంలో ఉండే మీరు తాండూరు బిసి సంఘం నాయకుడు రాజ్ కుమార్ పై మాట్లాడే అర్హత లేదన్నారు. బిసిల అభ్యున్నతికి..సంక్షేమంకు పాటు పడుతున్న సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ఖచ్చితంగా మద్దతు ఇస్తామన్నారు.బిసి సంఘం కండువాతో ప్రచారం చేస్తామన్నారు. బిసి సంఘం నాయకుడు రాజ్ కుమార్ పై ఈగ వాలినా బిసి ప్రజలు ఊరుకోరన్నారు. దశాబ్ద కాలంగా తాండూరులో బిసిల సమస్యలపై పోరాడుతున్న ఏకైక నాయకుడు రాజ్ కుమార్ అన్నారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్య ఆదేశాల మేరకు తాండూరులో బిఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డికి మద్దతు ప్రకటించామన్నారు. రోహిత్ రెడ్డిని గెలిపించుకొని బిసి సంఘం సత్తాను చూపిస్తామన్నారు. బిసి ముసుగులో కాంగ్రెస్, బీజేపిల నేతల సూటిపోటి మాటలతో బిసి సంఘం స్థైర్యంను దెబ్బతీయ లేరన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు నాయకోడి జ్యోతి ఉపాధ్యక్షురాలు అనిత, కార్యదర్శి విజయలక్ష్మి, సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్, బీసీ యువ నాయకులు రాము ముదిరాజ్, నర్సింగ్, మల్లేష్, నరేష్ యాదవ్, రమేష్, రాజు, ఆనంద్, నగేష్, రమేష్ టైలర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పేదరికాన్ని ఎందుకు నిర్మూలన చేయలేదు

- ఎమ్మెల్యే కాలే యాదయ్య



నవతెలంగాణ-నవాబుపేట్

నవాబ్ పేట్ మండలం ముభరక్ పూర్, గుబ్బడి పత్తేపుర్, చించల్ పేట్ గ్రామలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో బాగంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్కీములు అన్ని పోయి స్కామ్‌లు ఉంటాయన్నారు. పేదల పార్టీ అని నినాదం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు పరిపాలన చేసిన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదరికాన్ని పూర్తిగా ఎందుకు నిర్మూలన చేయలేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కాలే భవాని, జడ్పిటిసి జయమ్మ, సొసైటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి, మల్లారెడ్డి, ఆనంద్ రెడ్డి,దయాకర్ రెడ్డి ,బాలమణి, విర్జినమ్మ,శ్రీనివాస్, రత్నం, రామచంద్రయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఖాయం

- 80 స్థానాలలో బీఆర్ఎస్ గెలుపు
- ఇంటింటికీ బీఆర్ఎస్ మేనిఫెస్టోను తీసుకెళ్లండి
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి





నవతెలంగాణ-కొడంగల్ :

మరోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కొడంగల్‌లో మరోసారి మనం గెలవడం ఖాయమని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు,. దౌల్తాబాద్ మండలంలోని చెన్నకేశవ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయంలో త్రాగడానికి మంచినీళ్లు ఉండేవి కాదని మహిళలు అనేక అవస్థలు పడేవారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలు పటుకొని గ్రామ గ్రామాన తిరుగుతున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో కెసిఆర్ పెట్టిన సంక్షేమ పథకాలు వాళ్ల ప్రభుత్వ హాయంలో ఎందుకు గుర్తుకు రాలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాలలోకి వచ్చి ఓట్లు అడగడం లేదని, గతంలో వారు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు కాబట్టే ప్రజలు నిలదీస్తారని భయపడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి 9 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన కొడంగల్ నియోజకవర్గానికి 9సార్లు కూడా రాలేదన్నారు. 9 సంవత్సరాల కాలంలో కొడంగల్‌ను అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి గ్రామాలలోకి వచ్చి ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిపై గెలువలేనని ఉద్దేశంతోనే గుర్నాథ్‌రెడ్డినీ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఓటమి చెందడం ఖాయమన్నారు. బీఆర్ఎస్‌కు 80 స్థానాలు వస్తున్నాయని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కొనసాగుతారన్నారు, కొంతమంది సర్పంచు లు, ఉపసర్పంచులు పోతే ప్రజలు అంతా బీఆర్ఎస్‌తోనే ఉన్నామని సర్పంచ్, ఉపసర్పంచ్‌లు ఒంటరయ్యారన్నారు. ఎవరు అధైర్య పడకండి వచ్చేది మన ప్రభుత్వమే గెలిచేది మనమే నెల రోజులు కష్టపడండి ఐదు సంవత్సరాలు కొడంగల్ ప్రజలకు సేవ చేస్తానన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలను తిప్పికొట్టాల న్నారు. ఇంటింటికి బీఆర్ఎస్ మేనిఫెస్టోను తీసుకెళ్లా లన్నారు. రేషన్ కార్డు ఉన్న వాళ్లందరికీ సన్న బియ్యం ఇస్తారని, రూ.400కి సిలిండర్, రైతు బంధు రూ.16,000 అందిస్తామని, ఆరోగ్యశ్రీ రూ. 15 లక్ష వరకు అందిస్తామని ప్రజలకు వివరించాలని కార్యక ర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కోట్ల మహిపాల్, ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, మాజీ జెడ్పీటిసి మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రమోద్ రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు, నరోత్తం రెడ్డి, మాజీ జెడ్పీటిసి పకీరప్ప, సర్పంచులు మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శిరీష రమేష్, రామ కృష్ణారెడ్డి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దమ్ముంటే కోడంగల్‌లో గెలువు

- ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కోడంగల్‌లో ఎమ్మెల్యే గెలవాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో సవాల్ విసిరారు. కోడంగల్ మండలంలోని ఇందనూర్, కస్తూరి పల్లి, రావులపల్లి గ్రామాలలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని ఓడిస్తానని తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్, కొడంగల్‌లో తను రెండోసారి గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బీములు, కోట్ల యాదగిరి, విష్ణువర్ధన్ రెడ్డి, నరేష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలి



- డీసీసీబీ చైర్మన్, తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

కాంగ్రెస్‌కి మద్దతుగా నిలిచి, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు సహకరించాలని డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ తాండూరు నియోజకవర్గం అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణ కేంద్రంలో ముస్లిం మైనార్టీ పెద్దలని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరులో పార్టీ జెండా ఎగరవేయాలని కోరారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్, నాయకులు అబ్దుల్ రావుఫ్, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఐటి దాడులు

- గులాబీ గుండెల్లో గుబులు
- జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

ఓటమి భయంతోనే ఐటీ దాడులు చేయిస్తున్నారని, గులాబీ గుండెల్లో గుబులు రేపుతోందనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి ఆరోపించారు. గురువారం కందుకూరు మండలం గఫూర్‌నగర్‌కు చెందిన పలువురు ఇతర పార్టీల నాయకులు పార్టీ మండల అధ్యక్షులు సభావాత్ కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ఆర్, చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఇండ్లలో ఎన్నికల సమయంలో ఉన్నట్టుగా ఉండి ఐటీ దాడులు చేయించడం సిగ్గుచేటు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి, చిగురింత పారిజాత ఇండ్లలోనే ఎందుకు ఐటీ దాడులు కొనసాగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఐటీ దాడులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు దీప భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మదన పాల్‌రెడ్డి, అండే కార్ జగదీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పని భారమాయే.. పైసలు రాకపోయే..

- కూలి రూ.3 కోట్లు కూలి, రూ. 13 కోట్లు మెటీరియల్ డబ్బులు పెండింగ్
- మూడు నెలలుగా అందని వైనం
- రోజుకో కొత్త నిబంధన అమలు
- ఇబ్బందుల్లో కూలీలు

పేదల కోసం 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన హామీ చట్టం లక్ష్యం నీరుగారిపోతోంది. పేదలను ఆదుకోవాల్సింది పోయి మరిన్ని ఇబ్బందులకు గురిచేస్తోంది. ప్రస్తుత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్త కొత్త నిబంధనలు తెచ్చి కూలీలను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇదిలా ఉంటే చేసిన పనులకు సైతం డబ్బులు సరిగ్గా చెల్లించడం లేదు. మూడు నెలలుగా కూలీ డబ్బుల రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నవతెలంగాణ-తాండూర్ రూరల్

రెండేండ్ల నుంచి బీజేపీ ప్రభుత్వం కొత్త నిబంధనలు పెట్టింది. ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఉదయం, మధ్యాహ్నం ఆన్‌లైన్ హాజరు నమోదు చేయాలిన స్పష్టం చేసింది. అయినా కూలీలు పనికి వెళ్తున్నారు. ఉపాధి హామీనే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. అయితే పనులకు సంబంధించిన



డబ్బులు సకాలంలో రాక ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.

రూ.కోట్లలో పెండింగ్

వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు మూడు నెలలకు సంబంధించి సుమారు రూ.మూడు కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటితోపాటు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు, సీసీరోడ్లు, తదితర పనులకు సంబంధించిన డబ్బులు రూ.13కోట్లు చెల్లించాల్సి ఉంది. మూడు నెలలుగా ఇప్పుడు వేస్తాం.. అప్పుడు వేస్తాం.. అంటూ అధికారులు రోజుకో మాట చెబుతున్నారు. డబ్బులు కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని ప్రజలు కోరుతున్నారు.

మూడు నెలలు గడిచినా డబ్బులు రాలే



పట్నం వదిలి వచ్చి గ్రామంలో ఉపాధి కూలి చేస్తున్నా. హైదరాబాద్‌లో బతకలేక ఇక్కడికి వచ్చి ఈ పనులు చేసుకుంటే.. సమయానికి డబ్బులు రావడం లేదు. మూడు నెలలుగా డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే డబ్బులు చెల్లిస్తే బాగుంటుంది.

- నవీన్, కూలీ

పైసలు రాకపోయే పూట గడవకపాయే



ఉపాధి పని చేసి మూడు నెలలు గడిచినా కూలి డబ్బులు రాలేదు. జాబ్ కార్డు పట్టుకొని నిత్యం ఆఫీసు చుట్టూ తిరుగుతున్న డబ్బులు ఎప్పుడు వస్తాయని.. ఎవరిని అడిగినా వస్తాయంటున్నారు తప్పా ఇవ్వడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డబ్బులను వెంటనే చెల్లించాలి.

- మాణిక్యప్ప, కూలి

నాలుగు నెలలుగా నర్సరీలో పనిచేస్తున్న



నాలుగు నెలలుగా నర్సరీలో ఉపాధి కూలి పని చేస్తున్న. ఇప్పటికీ డబ్బులు రావడం లేదు. ఎంత చదువుకున్నా ఉద్యోగాలు రాక ఊళ్లో ఉండి ఉపాధి పనైనా చేసుకుని కూట గడుపుదాం అంటే ఆ కూలి డబ్బులు కూడా సమయానికి రాకపోయే. కుటుంబ పోషణకు అప్పులు చేయాల్సి వస్తోంది. పెండింగ్ డబ్బులు వెంటనే వేయాలి.

- నరేష్, నర్సరీ కూలి

పనిచేసిన ప్రతి పైసా అందిస్తాం



కూలి పని చేసిన ప్రతి పైసా కూలీలకు అందుతుంది. మూడు నెలలుగా డబ్బులు పెం డింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ డబ్బులకు సంబం ధించిన ని వేదికను ఉన్నతాధికారులకు అందజే స్తున్నాం. కొం చెం లేట్ అయినా అందరికీ డబ్బులు అందజేస్తాం.

- కృష్ణన్, డీఆర్డీఏ పీడీ

ఐటీ దాడులతో సబితమ్మకు సంబంధం లేదు

- లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోం
- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ఆర్ , చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఇండ్లలో జరిగిన ఐటీ దాడులతో బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఏలాంటి సంబంధం లేదని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం కందుకూరు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ తరపున పోటీ చేయడానికి ప్రయత్నం చేస్తున్న కిచెన్నగారి లక్ష్మారెడ్డి, టికెట్ ఆశించి భంగపడ్డ చిగురింత పారిజాత ఇండ్లలో జరుగుతున్న ఐటీ సోదాలో సబితమ్మకు ఏలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోనికి వస్తుందని, మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మ గెలుస్తుందని, సబితమ్మ ను బదునాం చేయడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. సబితమ్మ పై లేని పోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీ నరసింహారెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, మాదాపూర్ సర్పంచ్ సాయిలు, విగ్నేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, హను మంత రెడ్డి, తోకల రాజుగౌడ్, నవీన్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన తాండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు



నవతెలంగాణ-తాండూరు

తెలంగాణ రాష్ట్ర భూగర్భ గనులు, పౌర సంబంధాల శాఖ గౌరవ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డితో కలిసి తాండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమల్ దంపతులు కుటుంబ సమేతంగా గురువారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా తాండూ ర్ మున్సిపల్ అభివృద్ధికి సహకరించా లని, అలాగే పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. అందుకు సానికూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

జోరుగా ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మర్పల్లి మండలంలోని కోట్ మర్పల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాచన్న, నాయకులు ప్రచారం నిర్వహించారు.

మర్పల్లి మండలంలోని సిరిపురం గ్రామంలో ఎంపీపీ బట్టు లలిత రమేష్, నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామంలో మండల ఉపాధ్యక్షుడు అశోక్, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.







నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం

● ఏఈ చక్రపాణి



నవతెలంగాణ-మహేశ్వరం

నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మహేశ్వరం విద్యుత్ కార్యాలయం వద్ద సమావేశాన్ని నిర్వహించనున్నట్టు ఏఈ చక్రపాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ ఫిర్యాదులపై సదస్సు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వివిధ గ్రామాల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా ప్రశాంత్



నవతెలంగాణ-మహేశ్వరం

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా గట్టగల్ల ప్రశాంత్‌ను ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ నియమించారు. గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో మండల, జిల్లా స్థాయిలో వివిధ హెూదాలో ఉద్యమాలు నిర్మించిన సందర్భంగా ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా దండోరా ఉద్యమంలో చేస్తున్న శ్రమను గుర్తించి తనకు అవకాశం ఇచ్చిన మందకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ గ్రామశాఖ ఎన్నిక



నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని యం పి పటేల్‌గూడలో కాంగ్రెస్ గ్రామ శాఖను గురువారం ఎన్నుకున్నారు. కాంగ్రెస్ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు గౌని బాల్‌రాజ్‌గౌడ్ అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా పాశం సురేందర్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పటేల్ గూడ మాజీ సర్పంచ్ పాశం భాస్కర్‌గౌడ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-కుల్కచర్ల

కుల్కచర్ల మండలం చెరువు ముందలి తండా గ్రామపంచాయతీలో బీఆర్ ఎస్‌కు చెందిన నలుగురు వార్డు సభ్యులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. తండా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ సమక్షంలో కాలమ్మ, గోపాల్, లింగ్యా శంకర్, టోప్య నాయక్, రవీందర్, రాజు, అనిల్, గోవింద్, రాజేష్, గోబిరియ నాయక్ రాములమ్మ మాణిక్యమ్మలో చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుమ్మరి స్వామి, అంతారం సర్పంచ్ కృష్ణ, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, విటల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మెతుకు ఆనంద్‌ను మరోసారి గెలిపించాలి

● డాక్టర్ మెతుకు సబితాఆనంద్



నవతెలంగాణ-బంట్వారం

బీఆర్ఎస్ వికారాబాద్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను మరోసారి గెలిపించాలని ఆయన సతీమణి డాక్టర్ మెతుకు సబితాఆనంద్ కోరారు. గురువారం వికారాబాద్ మున్సిపాలిటీలి పరిధిలోని ఎన్నెపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.

నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి



● కందుకూరు ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్

నవతెలంగాణ-మహేశ్వరం

నేటి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కందుకూరు ఆర్డీవో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికలకు నేటి నుండి ఈ నెల 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని ఆయన తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతుందని అన్నారు. మహేశ్వరం నియోజక వర్గంలో 5 లక్షల 33 వేల 848 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. స్త్రీలు 2 లక్షల 74 వేల 673, పురుషులు 2 లక్షల 58 వేల 908 మంది ఉన్నారని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై ప్రత్యేక నిఘాను పెట్టినట్లు ఆయన వివరించారు. ఒక అభ్యర్థి రెండు నియోజక వర్గాలకు మించి నామినేషన్లను వేయరాదని అన్నారు. అంతకు మించి నామినేషన్లను వేసినచో అట్టి అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తామని అన్నారు. ఒక అభ్యర్థి తన పూర్తి వివరాలను 10 లేక 100 రూపాయల బాండ్ పేపర్లలో ఆయన పూర్తి వివరాలను పొందుపర్చాలని ఆయన సూచించారు. ప్రతి అభ్యర్థి 178వ ఆర్టికల్ ప్రకారం ప్రతిజ్ఞ చేయాలని ఆయన తెలిపారు. ఈ నెల 14, 15న నామినేషన్ల విత్ డ్రాలు ఉంటాయని అన్నారు. ఒక అభ్యర్థి రూ. 10వేలను డిపాజిట్ చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు చెల్లించాలని ఆయన తెలిపారు. పాస్ ఫోటోలను కొత్తవి జతపర్చాలని అన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు పార్టీ బి ఫారాలను ఈ నెల 10 తారీఖు లోపల సంబంధిత అధికారికి అందజేయాలని అన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 542 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు.

పీహెచ్‌డీ పొందిన ఏఈ నరసింహులు

నవతెలంగాణ-షాద్‌నగర్

ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఇంజనీరింగ్ విభాగంలో షాద్‌నగర్ మున్సిపల్ ఏఈ నర్సింలు పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. గత నెల 31న నిర్వహించిన ఉస్మానియా యూనివర్సిటీ 83వ కన్వెన్షన్ కార్యక్రమంలో ఉస్మానియా ప్రొఫెసర్ల నుంచి పీహెచ్‌డీ పట్టాను అందుకున్నట్టు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో రిసెర్చ్ చేసి పట్టా పొందినట్టు తెలిపారు. పీహెచ్‌డీ పట్టా పొందిన ఏ.నరసింహులును మున్సిపల్ అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పుర ప్రముఖులు



అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

బోరు మోటార్ల వైర్లు దొంగలింపు

● ధర్మన్నగూడ, చౌదర్పల్లి గ్రామాల్లో ఘటన



నవతెలంగాణ-యాచారం

రాత్రిపూట పొలాలలో బోరు మోటర్ల వైర్లను దొంగలు ఎత్తుకెళ్తున్న సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. మండల పరిధిలోని ధర్మన్నగూడ, చౌదర్పల్లి గ్రామాలకు చెందిన 24 మంది రైతుల కు బోరు మోటర్ల వైర్ ను బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. గురువారం ఉదయాన్నే పొలం పనులకు వెళ్లి చూసిన రైతులు ఆందోళనకు గురయ్యారు. దాదాపు ఈ రెండు గ్రామాలలో 32 బోర్ వైర్ కలెక్షన్లను దొంగలు కత్తిరించి ఎత్తుకెళ్లారు. దొంగలంతా ఒక ఆటోలో 5 మందితో ముఠాగా వచ్చి ఎత్తుకెళ్లి ఉంటారని బాధిత రైతులు అంచనా వేస్తున్నారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు పెరుమాండ్ల అంజయ్య తో పాటు పలువురు నాయకులు బోరు మోటర్ వైర్ ఎత్తుకెళ్లిన తీరును పరిశీలించారు. అనంతరం రైతులతో కలిసి యాచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ దొంగలను పట్టుకుని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మన్నగూడ సర్పంచ్ మండల బాషయ్య, ఉప సర్పంచ్ పాండు, సీపీఐ(ఎం) నాయకులు ఎం.శ్రీమన్నారాయణ, ఏం. రాములు, నందీశ్వర్, బాధిత రైతులు రావుల కొమరయ్య, శ్రీశైలం, రమేష్, యాదయ్య, శ్రీను, సాయిలు, తదితరులు ఉన్నారు.

భారీగా నగదు, మద్యం స్వాధీనం

● సీఐ లక్ష్మణ్ గౌడ్

నవతెలంగాణ-చందానగర్

తెలంగాణ శాసనసభ ఎన్నికల షెడ్యూలు విడుదలైనప్పటి నుండి ఇప్పటివరకు శేరిలింగంపల్లి ప్రొబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.36 లక్షల 40 వేల అక్రమ మద్యం, డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలను సీజ్ చేసినట్టు శేర్లింగంపల్లి ఎక్సైజ్ ఇన్స్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నారాయణ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డిల ఆదేశాల మేరకు శేర్లింగంపల్లి మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్టు తెలిపారు. 109 కిలోల గంజాయి, 58 గ్రాముల చరాస్, 20 లీటర్ల నాన్ డ్యూటీ లిక్కర్, 190 లీటర్ల, అక్రమ విదేశం మద్యం, 75 లీటర్ల బీరు, 1130 కళ్ళును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. మద్యం గురించి వివరాలు తెలిస్తే 1800 4252523 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ వీరబాబు, ఎస్ఐ ఎన్. శ్రీనివాసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-కొడంగల్

దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ ఏపూరి కృష్టారెడ్డి, మాజీ ఎంపీటీసీ రొయ్యలి బీములు, వార్డు సభ్యులు ఎల్మకంటి ఈశ్వరప్ప, ఏపూరి రఘువర్ధన్ రెడ్డి, వెంకటపురం మాణికప్ప, పకీరప్ప, రామప్ప లతోపాటు పలువురు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో



చేరారు. వీరికి కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఇంటి సామాగ్రి అందజేత



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని పుల్‌సింగ్‌తండా గ్రామపంచాయతీలో ఉప్పల చారిటబు ల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణానికి సామాగ్రి అందజేశారు. మేఘవత్ శంకర్, మెగావత్ రూప్లి ఇద్దరికీ సిమెంట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెగావత్ లలిత రాజు, ఉప సర్పంచ్ శ్రీను, వార్డ్ సభ్యులు శ్రీను, దాస్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

● సీఐ ముని



నవతెలంగాణ-మహేశ్వరం

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని సీఐ ముని తెలిపారు. త్వరలోనే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మహేశ్వరం సీఐ ప్రజలకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జరుగబోయే ఎన్నికలలో ప్రజలు ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల కోడ్‌లో భాగంగా మండలంలో 10 మంది రౌడీ షీటర్లను, 33 మంది అనుమానితులను ఇప్పటి వరకు బైండోవర్ చేసినట్టు వివరించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● తాండూర్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు రూరల్

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తల్లి రుణం తీరాలంటే కచ్చితంగా చేతి గుర్తుకు ఓటేసి పార్టీని గెలిపించాలని తాండూర్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి కోరారు. గురువారం తాండూరు మండలం ఖాంజాపూర్ గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. పార్టీ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు రాజేష్, రామ్‌రెడ్డి, వెంకట్, చరణ్, మహేష్ గౌడ్, జాఫర్, రసూల్, దాసరి వెంకటయ్య, హనుమప్ప, మొగులప్ప, రమేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



- నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుంది
- అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి. వెంకట మాధవరావు


నవతెలంగాణ-షాద్‌నగర్

ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి వెంకట మాధవరావు అన్నారు. గురువారం షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి అసెంబ్లీ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుందని, ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు షాద్‌నగర్ ఆర్డిఓ కార్యాలయంలో ఈ నెల 3వ తేదీ నుండి 10 తేదీ సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని పేర్కొన్నారు. మధ్యలో వచ్చే ఒక ఆదివారం సెలవు దినంగా ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థి వెంట నలుగురు మాత్రమే కార్యాలయంలోకి నామినేషన్ వేసేందుకు రావాలని తెలిపారు. నామినేషన్ కార్యాలయం నుండి వంద మీటర్ల వరకు నిషేధాజ్ఞలు ఉంటాయని, కేవలం అభ్యర్థికి సంబంధించిన వారిని మాత్రమే లోపలికి అనుమతిస్తామని మిగతావారు వంద మీటర్లకు దూరంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ఫీజు పదివేల రూపాయాలు ఉంటుందని, ఎస్సీ ఎస్టీలకు ఐదువేల రూపాయలు ఉంటుందని కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలని తెలిపారు. నామినేషన్ గడువుకు 48 గంటల ముందు జాతీయ బ్యాంకుల్లో అభ్యర్థి ఖాతా తెరవాలని సూచించారు. తన కుటుంబ సభ్యుల పేరిట లేదా ఎలక్షన్ ఏజెంట్ పేరిట జాయింట్ అకౌంట్ ఉండవచ్చని స్పష్టం చేశారు. నామినేషన్లు వేసేటప్పుడు ర్యాలీలు ప్రదర్శనలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి ఉండాలని చెప్పారు. అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఒక అభ్యర్థి నాలుగు నామినేషన్ సెట్‌లు వేయవచ్చని అన్నారు. షాద్‌నగర్ అసెంబ్లీలో మొత్తం ఆరు మండలాలు ఫరూక్‌నగర్, కొత్తూరు, నందిగామ, కేశంపేట, కొందుర్గు, చౌదరి గూడా మండలాల్లో మొత్తం 2 లక్షల 25వేల 470 మంది ఓటర్లు ఉన్నారని, అక్టోబర్ 31 నాటికి 6051 కొత్త ఓట్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. గతంలో కంటే ఈ దఫా ఎన్నికల్లో 14 వేల ఓటర్లు పెరిగారని అన్నారు. ప్రస్తుతం పురుష ఓటర్లు 1 లక్ష 1872 మంది ఉండగా, స్త్రీలు 1 లక్ష 11,583 మంది ఉన్నారు చెప్పారు. అలాగే 15 మంది టాన్స్ జెండర్స్ ఉన్నారని వివరించారు.

అభివృద్ధి చేసే నాయకుడిని గెలిపించాలి

- బీఆజేపీ మండలాధ్యక్షులు శేరి రాంరెడ్డి

నవతెలంగాణ-దోమ



పోలింగ్ బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సమన్వయంతో కష్టపడి పని చేసి అభివృద్ధి చేసే నాయకుడిని గెలిపించాలని బీజేపీ దోమ మండలాధ్యక్షులు శేరి రాంరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దోమ మండలంలోని అన్ని గ్రామాల్లో బూతుల వారిగా ఉన్న ఓటర్లను కలిసి కేంద్రంలోని ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, అన్ని వర్గాల వారి అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం







- జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్
- ఆయా మండలాల్లో జైపాల్ యాదవ్ గెలుపుకోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు మద్దతుగా కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తాండా, కానుగుబాయి తాండా, కొండ్రిగానిబోడు తాండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దశరథ్ నాయక్ మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించాలంటే, జైపాల్ యాదవ్ ను మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా కొండ్రిగానిబోడు తాండాలో ఇటీవల గడ్డికోత యంత్రం ద్వారా గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కృష్ణ ను దశరథ్ నాయక్ పరామర్శించి తనవంతు సహాయంగా జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అతనికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లక్పతి నాయక్, ఉపసర్పంచులు పాండు నాయక్, శ్రీను, రాజు, గణేష్, డైరెక్టర్ సేవ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జైపాల్ యాదవ్ గెలుపుతోనే మరింత అభివృద్ధి

బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపుతోనే కల్వకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్‌రావు అన్నారు. ఆమనగల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్‌రావు, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తుందని గుర్తు చేశారు. అవి యధావిధిగా కొనసాగడంతో పాటు పేద ప్రజలకు అవసరమైన మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జైపాల్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా పంపాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పలువురు అర్జున్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నిట్ట మంగమ్మ నారాయణ, దోనాదుల కుమార్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, నాయకులు వెంకటయ్య, రంగయ్య విజయ్, వస్పుల సాయిలు, వెంకటపురం శివ, రాంనుంతల సర్పంచ్ సోనా శ్రీను నాయక్, గండికోట శంకర్, పరమేష్, కొప్పు విజెందర్, రామకృష్ణ, జంగయ్య, గణేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన నేతలు

ఈ నెల 5న ఆమనగల్ పట్టణంలో ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులకు పలు సలహాలు సూచనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గండికోట శంకర్, ఉపసర్పంచ్ సాయికుమార్, వెంకటేష్, నరసింహ, కొప్పు గణేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ విజయం ఖాయం

- వికారాబాద్ ఎమ్మెల్యే మెతకు ఆనంద్

నవతెలంగాణ-ధారూర్

పదేండ్లలో చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి తెస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తెలిపారు. మండల పరిధిలోని ధర్మాపూర్, మున్నూర్, గడ్డమీద గంగారం, నర్సాపూర్ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టులో సీఎం కేసీఆర్ ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. పదేండ్లలో రాష్ట్ర అభివృద్ధి ఎంతో జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో వికారాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పెద్దలు పార్టీ ముఖ్య నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్ కేంద్రాలు పరిశీలిన

- ఎంపీడీఓ శ్రీనివాస్

నవతెలంగాణ-మంచాల



మండల పరిధిలోని ఆరుట్ల, అస్మత పూర్, జపాల్, మంచాల పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్టు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 45 ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో గురువారం కొన్ని పరిశీలించినట్టు తెలిపారు. ఎన్నికల కోసం ఎలాంటి సౌకార్యలు తీసుకోవాలి, ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయని పరిశీలించినట్టు తెలిపారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతామని తెలిపారు.



కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

- పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

నవతెలంగాణ-పరిగి

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. గురువారం పరిగి పట్టణ కేంద్రంలోని తొమ్మిదవ వార్డు శాంతినగర్‌లో ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 14 సంవత్సరాలు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కొట్లాడి తెచ్చుకున రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. నేడు సంక్షేమ పథకాలు ప్రజాధరణ పొందుతున్నాయని తెలిపారు. ఎక్కడలేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో కొనసాగుతున్నాయని, ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. పింఛన్లు ఐదువేలకు పెంచుతూ, కల్యాణలక్ష్మి రెండు లక్షలకు పెంచుతూ సీఎం కేసీఆర్ కొత్త మేనిఫెస్టులో ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ ఆచరణకు సాధ్యం కానీ ఆరు గారెంటీ పథకాలు ప్రకటించారని విమర్శించారు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన వెంబడే ఇస్తానన్న హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పెట్టిన పథకాలు ఎన్నికల కోసమే తప్ప, ఆచరణకు సాధ్యం కావని అన్నారు. కనుక మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





బీఅర్ఎస్‌కు మరోసారి పట్టంకట్టండి

- పేదల సంక్షేమమే పరమావధిగా బీఅర్ఎస్ పాలన
- జడ్పీటీసీ ప్రమోదిని

నవతెలంగాణ-కోట్‌పల్లి

బీఅర్ఎస్‌కు మరోసారి పట్టంకట్టాలని జడ్పీటీసీ ప్రమోదిని కోరారు. గురువారం కోట్‌పల్లి మండల పరిధిలోని ఒగ్లాపూర్, ఇందోల్ గ్రామాల్లో ఆమె ఇంటిఇంటికి వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన పథకాలను వివరించారు. పదేండ్లలో చేసిన అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. పేదల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆమె గుర్తుచేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి మరోసారి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంచందర్, శోబా రాణి రాములు, ఎంపీటీసీ అంబిక రాజు, నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్, పాండు, బందయ్య శివానందం, కావలి అనంతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

జడ్పీటీసీ తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి

నవతెలంగాణ-కేశంపేట



వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బొదునంపల్లి, దత్తాయపల్లి గ్రామాలలో గ్రామ కమిటీల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ రోజు రోజుకి బలం పుంజుకుంటున్నదని,ఆరు గారంటీలను ప్రజలలోకి తీసుకువేళ్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ విజయం కోసం కృషి చేయాలి తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం,నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, భాస్కర్ గౌడ్, వార్డు సభ్యులు నాగేశ్వర్, నీల పాండు, నర్సింలు, యాదయ్య, వెంకట్ రెడ్డి, అనసూయమ్మ, రమేష్, మల్లయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగి పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పరిగి టౌన్, మండల పార్టీ నాయకులతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొప్పులు మహేష్‌రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పరిగి మున్సిపాలిటీని, పరిగి మండల పరిధిలోని వివిధ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. ఆచరణకు సాధ్యం కానీ మేనిఫెస్టో తెచ్చి కాంగ్రెస్ నాయకులు మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమ పాలన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని తెలిపారు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలు సూచించారు. తొమ్మిదేండ్ల కాలంలో చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరాలన్నారు. కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎంపీపీ అరవింద్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, రైతుబంధు అధ్యక్షుడు రాజేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మీర్ మహమూద్ అలీ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి
- ప్రచారంలో దూసుకుపోతున్న ఆచారి
- బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

నవతెలంగాణ-ఆమనగల్

ఐదు సార్లు ఓటమిపాలైన ఆరవసారి ఆత్మస్థైర్యంతో మీ ముందుకు వస్తున్న తనను ఒక్కసారి అవకాశం కల్పిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కడ్తాల్ మండలంలోని పల్లె చెల్క తాండా, చరికొండ, ముద్విన్, ఎక్వాయిపల్లి తదితర గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న తనను ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువతీ యువకులు పూల వర్షం కురిపిస్తూ డప్పుల దర్వులతో, మంగళహారతులతో, బతుకమ్మలతో ఘనస్వాగతం పలికారు. అంతకు ముందు ఆయన చరికొండ గ్రామంలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మాన్య నాయక్, గిరిజన మోర్చా నాయకులు సాయిలాల్ నాయక్, రాందాస్ నాయక్, వీరయ్య, నరేందర్, మోహన్ రెడ్డి, మహేష్, భగీరథ్, రవి, జంగం సాయిలు, వెంకటేష్, రెడ్యా నాయక్, చందన్ తదితరులు పాల్గొన్నారు.



ఆచారికి మద్దతుగా ఆమనగల్ లో విస్తృత ప్రచారం

బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గురువారం బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం గత 35 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న కల్వకుర్తి ముద్దు బిడ్డ ఆచారిని ఆశీర్వదించాలని చీరువ్యాపారులను వారు వేడుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య, తాలూకా కోకన్వీనర్ గోరటి నర్సింహ, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ సింగ్, కౌన్సిలర్ చెన్నకేశవులు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కండె సాయి, హరినాథ్, గోరటి యాదగిరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'11న జరిగే మాదిగల విశ్వరూప సభను జయప్రదం చేయాలి'

నవతెలంగాణ-కొడంగల్

ఈ నెల 11న హైదరాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సుభాష్, ఉపాధ్యక్షుడు మల్కప్ప పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో మహాసభ కరపత్రాలను ఎమ్మార్పీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశ పెట్టాలనే డిమాండ్‌తో మహాసభను తలపెట్టినట్టు తెలిపారు. హైదరాబాద్‌లో తలపెట్టిన మహాసభకు



నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మాదిగ, ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంజి, తిరుపతి, అశోక్, మధు, మహేశ్, దశరథ్, వెంకటేశ్, మనోహర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఆర్‌ను గెలిపించండి





- 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం
- డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

పరిగి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి , కాంగ్రెస్ బ్లాక్ బీ అధ్యక్షుడు భరత్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండలం చెరువు ముందలి తండా, నేరెళ్ళకుంట తండాలలో కాంగ్రెస్ గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కుమ్మరి స్వామి, కనకం మొగులయ్య, మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్, అంతారం సర్పంచ్ కృష్ణ, భరత్ రెడ్డి, శివానంద్, గణేష్ ముదిరాజ్, సోమలింగం, తదితరులు పాల్గొన్నారు.



నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలి



- మర్రి, దండెం కూడా కలిసొస్తరు
- వారిలో స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు
- పార్టీ నిర్ణయమే శిరోదార్యం
- ఐక్యమత్యంతో అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఖాయం
- కాంగ్రెస్ నాయకుల ఐక్యత రాగం
- ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి విలేకరుల సమవేశం

నవతెలంగాణ రంగారెడ్డి ప్రతినిధి

తెలంగాణలో నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఐక్యమత్యంతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుంటామన్నారు. టికెట్ ఆశించి బంగబడిన మర్రి నిరంజన్ రెడ్డి, దండెం రాంరెడ్డి కూడా కలిసొస్తారని ప్రకటించారు. దాంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఐక్యత రాగం వినిపించింది. ఈ మేరకు ఇబ్రహీంపట్నంలోని శాస్త్ర గార్డెన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి సీనియర్ నాయకులు కోదండరెడ్డి, పాశం లక్ష్మీపతిగౌడ్, ఈసీ శేఖర్‌గౌడ్, కొత్తకుర్మ శివకుమార్, మంగమ్మ తదితరులు మాట్లాడారు. గత 36 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి లేకుండా పోయారని చెప్పారు. అందుకు అనేక వాతావరణ పరిస్థితులున్నాయని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం తొమ్మిది మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధిష్టానం మల్‌రెడ్డి రంగారెడ్డి వైపే మొగ్గుచూపిందని చెప్పారు. అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఈసీ శేఖర్‌గౌడ్, శివకుమర్, మంగమ్మతో పాటు సీనియర్ నాయకులు లక్ష్మీపతి గౌడ్ కూడా కలిసి రావడం జరిగిందని గుర్తు చేశారు. మరో ఇద్దరు నేతలైన మర్రి నిరంజన్ రెడ్డి, దండెం రాంరెడ్డి కూడా కలిసి వస్తారని చెప్పారు. టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న నాయకులను స్క్రీనింగ్ కమిటీ పిలిచి మాట్లాడుతుందని అందుకే ఈ రోజు వారిద్దరూ రాలేదని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు. అభాగ్యులకు ఆర్థిక చేయూత అందించే వారు కరువయ్యారన్నారు. మహిళా హక్కుల కాలరాస్తున్నారని చెప్పారు. దీనికి బీఆర్ఎస్ అభ్యర్థి ప్రధాన కారణమన్నారు. ఈ ప్రాంతం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందిందని చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను సేకరిస్తున్నా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. ఫార్మాసిటీ ద్వారా ఈ ప్రాంతాన్ని కలుషితం చేశారని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్టాన్ని తుంగలో తొక్కిందని మండిపడ్డారు. 19330 ఎకరాలను సేకరించిందని చెప్పారు. సుమారు



రూ.70కోట్ల నష్టపరిహారం అధికారులు, అధికార పార్టీ నాయకులు కలిసి బినామి పేర్లతో కాజేశారని చెప్పారు. నిర్వాసిత రైతులకు మొండి చేయి చూపారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారన్నారని చెప్పారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు. ఇబ్రహీంపట్నంలో 67 ఎకరాలను మిగులు భూమిని రాత్రికి రాత్రే ఓఆర్‌సీ ద్వారా కాజేసారన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే హెచ్ఎండిఏ వెంచర్లు చేస్తూ రియల్ వ్యాపారం చేస్తుందన్నారు. ఈ తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తుందని చెప్పారు. ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామన్నారు. ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధిష్టాన నిర్ణయమే శిరోధార్యమన్నారు. ఈ ప్రాంతంలో బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ భూపతిగల మహిపాల్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు గురునాథరెడ్డి, వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్ రెడ్డి, ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్స్ ఆర్థిక, స్రవంతి, కౌన్సిలర్లు, సిద్ధంకి కృష్ణారెడ్డి, భాను, మమత తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో చేరిక

నవతెలంగాణ-గండిపేట్

సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ కార్పొరేటర్ షాపూరం శ్రీనాథ్ రెడ్డి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ హైదర్షాకోట్ 5వ వార్డులో సాయంత్రం బహిరంగ సభలో వికారాబాద్ చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తమ అనుచర వర్గంతో కలిసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ప్రకటించారు. అనంతరం హైదర్షాకోట్‌లో బహిరంగసభతో పాటు రోడ్డు షో నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ మహేందర్ గౌడ్ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, గండిపేట మండలాధ్యక్షులు రామేశ్వరం నరసింహ, గోకరి సురేష్ గౌడ్, కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్ సాగర్ గౌడ్



మంద రవీందర్ రెడ్డి సంతోష్ రాజ్ రెడ్డి అస్లంబీన్ కోఆప్షన్ మెంబర్స్ మలాకిరత్నం, కవిత పెంటయ్య జగదీష్ వెంకట్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామ్ దాస్ డైరెక్టర్లు లక్ష్మీబాయి సాయిబాబా రాజు నాయక్, నాయకులు నాగరాజు సయ్యద్ కాజా మల్లేష్ యాదవ్ రజాక్ బాయ్, నరేష్ వెంకటేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రెజ్లింగ్ పోటీల్లో మరిన్ని విజయాలను సాధించాలి

- రంగారెడ్డి జిల్లా కోచ్ రాజుకుమార్

నవతెలంగాణ-గండిపేట్

భవిష్యత్‌ల్లో విద్యార్థులు రెజ్లింగ్ పోటీల్లో మరిన్ని విజయాలను సాధించాలని రంగారెడ్డి జిల్లా కోచ్ కోల్లూర్ రాజుకుమార్ అన్నారు. గురువారం నార్సింగి విద్యార్థులు నగరంలోని ధూల్‌పేట్ నిర్వహించిన రెజ్లింగ్ పోటీల్లో జిల్లా నుంచి నార్సింగి విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. రెజ్లింగ్ పోటీల్లో 2వ చాంఫియన్‌షిఫ్ సాధించిన అరవింద్, సన్నీ ఫైజాన్ 3 వ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో విద్యార్థులు, నాయకులు శ్రీధర్, ఫహీంబాయ్, జ్ఞానేశ్వర్, నరేష్, ప్రశాంత్, నవీణ్ తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రచారం





నవతెలంగాణ-గండిపేట్

కేసీఆర్ అమలు చేసిన పథకాలతో మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని, రాజేంద్రనగర్‌లో ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని నాయకులు ప్రజలకు వివరించారు. గురువారం నార్సింగిలో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్ సమక్షంలో ప్రకాష్ గౌడ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీలో సీనియర్ నాయకులు నిలేస్‌దూబె, ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి సమక్షంలో నేక్నాంపూర్, అల్కాపూర్, మణికొండ, పుప్పాల్‌గూడలో ప్రచారం నిర్వహించారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ మహేందర్‌గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్ సమక్షంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రకాష్ గౌడ్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మహిళలు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కాటన్‌పల్లి కేశవులు, సత్తారి రాజిరెడ్డి ఎన్నిక





నవతెలంగాణ రంగారెడ్డి ప్రతినిధి

పీఆర్టీయూటీ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కాటన్‌పల్లి కేశవులు, సత్తారి రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి భిక్షంగౌడ్, పత్రిక సంపాదకులు పుంర్డెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సత్తిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. 2023-24సంవత్సరాలకు గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజి రెడ్డి మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్ బిల్స్, సరెండర్ బిల్లులు, జీపీఎఫ్ పార్ట్ ఫైనల్ రుణాలు వెంటనే ఇచ్చేలా ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. ప్రమోషన్లు బదిలీలపైనున్న కోర్టు కేసులు వెంటనే పరిష్కారం చేసేలా కషి చేయాలని ప్రభుత్వానికి కోరారు.